News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 05 | సంచిక :84 | ఖమ్మం | శనివారం, మే 9, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## కాంగ్రెస్ పాలనలో రైతులు, విద్యార్థులు ఆగమవుతున్నారు



- దేశమంతా కాంగ్రెస్ దరిద్రాన్ని వదిలించుకుంటే..
- తెలంగాణలో నెత్తిపై రుద్దుకున్నారు.. కేటీఆర్ సెటైర్లు
- రేవంత్‌కు కంటిలో నలుసులా తయారయ్యామని అరెస్టు చేస్తారా?
- బీఆర్ఎస్ ఆందోళనతో కాంగ్రెస్ ఆగమైతుంది

హైదరాబాద్

దేశమంతా కాంగ్రెస్ దరిద్రాన్ని వదిలించుకున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. తెలంగాణలో మాత్రం కాంగ్రెస్ దరిద్రాన్ని నెత్తిపై రుద్దుకున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులు, విద్యార్థులు ఆగమవుతున్నారని అన్నారు. రెండున్నరేళ్లలో నోటిఫికేషన్లు లేవని తెలిపారు. మేమేం తప్పు చేశామని అరెస్టు చేస్తారని కేటీఆర్ ప్రశ్నించారు. రేవంత్‌కు కంటిలో నలుసులా తయారయ్యామని అరెస్టు చేస్తారా అని మండిపడ్డారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలేవి? రైతు డిక్లరేషన్ సంగతి ఏమైందని - మిగతా2లో



## గంగోత్రి నుంచి గంగాసాగర్ వరకు ఉన్నది బీజేపీ ప్రభుత్వాలే

- టీఎంసీ హింసా రాజకీయాలకు బంగాల్ ప్రజలు చరమగీతం పాడారు
- బీజేపీ విజయాన్ని శ్యామాప్రసాద్ ముఖర్జీకి అంకితం ఇస్తున్నాం
- బంగాల్‌లో అనేక మంది బీజేపీ కార్యకర్తల ప్రాణాలు కోల్పోయారు
- కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

- మిగతా2లో

# అన్ని విధాలా కొడంగల్ అభివృద్ధి

**శ్రీవారి ఆలయం.. పేదల తిరుపతిగా అభివృద్ధి..**

- దేశంలోని గొప్ప పరిశ్రమలన్నీ కొడంగల్‌కు తీసుకొస్తున్నాం
- కొడంగల్‌లో పర్యటించిన సీఎం రేవంత్ రెడ్డి
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- కొడంగల్‌లో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి భూమిపూజ
- కొడంగల్‌లో రాజకీయాలు పక్కనపెట్టి పని చేద్దామని పిలుపు



హైదరాబాద్

దేశంలోనే గొప్ప ఆగమ శాస్త్ర సలహాదారులు సుందరవరదాచార్యులని సీఎం రేవంత్‌రెడ్డి కొనియాడారు. సుందరవరదాచార్యులు పేరును కొడంగల్‌లోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఏదో ఒక ప్రాంగణానికి పెడతామని వెల్లడించారు. తన సొంత నియోజక వర్గంలో పర్యటించిన రేవంత్ రెడ్డి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. కొడంగల్‌లో రూ.110 కోట్లతో పునర్నిర్మాణం చేయనున్న శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయానికి ఆయన భూమి పూజ చేశారు. రాష్ట్రం గర్వించదగిన గొప్ప కార్యక్రమాన్ని ఇక్కడ నిర్వహించామని రేవంత్ రెడ్డి తెలిపారు. - మిగతా2లో

## శిథిలావస్థ నుంచి పునరుద్ధరణ దాకా సోమనాథ్ ప్రస్థానం

- 1000రోజుల ప్రత్యేక పూజలు
- సోమనాథ్ దుస్థితి గురించి సర్దార్ పటేల్ కలవరపడేవారు
- ఆయన చొరవ వల్లే ఆలయ పునర్నిర్మా-ణం
- సోమనాథ్‌ను ప్రారంభించి మే 11 నాటికి 75 ఏళ్లు
- అందుకే ఆలయ సందర్శనకు వెళ్తున్నా
- సంపాదకీయంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ

- మిగతా2లో



# నిప్పుల కొలిమిలా తెలంగాణ

- నేటి నుంచి భానుడి విశ్వరూపం..
- బయటకు వస్తే మాడిపోవాల్సిందే!
- తెలంగాణలో ఎండలు నిప్పులు చెరుగుతున్నాయి
- ఇన్నాళ్లూ ఒక మోస్తరుగా ఉన్న ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పడగ విప్పాయి
- రాష్ట్రవ్యాప్తంగా నేటి నుంచి ఎండల తీవ్రత భారీగా పెరగనుంది
- ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల సెల్సియస్ మార్కును దాటుతాయి



హైదరాబాద్

తెలంగాణలో ఎండలు నిప్పులు చెరుగుతున్నాయి. ఇన్నాళ్లూ ఒక మోస్తరుగా ఉన్న ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పడగ విప్పాయి. రాష్ట్రవ్యాప్తంగా రేపటి నుంచి అంటే శనివారం (మే 09) ఎండల తీవ్రత భారీగా పెరగనుందని, ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల సెల్సియస్ మార్కును దాటుతాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ మేరకు రాష్ట్రంలోని పలు జిల్లాలకు - మిగతా2లో



## బంగాల్ సీఎంగా సువేందు అధికారి

- కొలువుదీరనున్న బీజేపీ తొలి సర్కార్
- బంగాల్ ముఖ్యమంత్రిగా బీజేపీ నేత సువేందు అధికారి బాధ్యతలు చేపట్టనున్నారు
- ఆరేళ్ల క్రితం బీజేపీలో చేరిన సువేందు ఇప్పుడు బంగాల్‌లో బీజేపీ విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించారు

- మిగతా2లో

## తమిళనాట ఉత్కంఠకు తెర

- విజయ్‌కు గవర్నర్ గ్రీన్‌సిగ్నల్
- సీఎంగా నేడు ప్రమాణస్వీకారం చేయనున్న టీవీకే చీఫ్ విజయ్
- నేడు ఉదయం 11 గం.కు ప్రమాణం చేయనున్న విజయ్

- మిగతా2లో



# ఆగస్టు నాటికి మూసీ పునరుజ్జీవ పనులు మొదలు

- తొలి దశలో రూ.7,055 కోట్లతో అభివృద్ధి
- మూసీ ప్రాజెక్టుపై మంత్రివర్గ ఉపసంఘం సమావేశం
- మూసీ డీపీఆర్ వివరాలను మంత్రులకు అందించిన అధికారులు
- తొలి దశలో చేపట్టే పనులకు ఏడీబీతో చర్చలు ముగిసినట్లు వెల్లడి
- మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుపై నెలకొన్న అనుమానాలు నివృత్తి చేయాలని, ప్రయోజనాలపై విస్తృతంగా ప్రచారం చేయాలి
- మూసీ పునరుజ్జీవనం వల్ల కలిగే ఉపయోగాలపై నగరంలో విస్తృతంగా ప్రచారం చేయాలి



హైదరాబాద్

మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు పనులను ఆగస్టు నాటికి ప్రారంభించాలని అధికారులను మంత్రివర్గ ఉపసంఘం ఆదేశించింది. ప్రజల ఆస్తులపై ప్రభావం లేని ఐదు కిలోమీటర్ల మేర పనులు చేపట్టాలని తెలిపింది. నిర్మాణాలపై ఎక్కువ ప్రభావం లేకుండా అలైన్‌మెంట్‌లు మార్చాలని సూచించింది. ప్రాజెక్టులో భాగంగా మూసీలో పలు చోట్ల టూరిజం స్పాట్లుగా ఆకర్షించేలా రబ్బర్ డ్యాంలను నిర్మించేలా ప్రణాళిక చేశారు. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుపై నెలకొన్న అనుమానాలు నివృత్తి చేయాలని, ప్రయోజనాలపై విస్తృతంగా ప్రచారం చేయాలని అధికారులకు కేబినెట్ సబ్ కమిటీ దిశానిర్దేశం చేసింది. ప్రజాభవన్‌లో మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుపై కేబినెట్ సబ్ కమిటీ ఛైర్మన్ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సభ్యులు - మిగతా2లో



## మా దేశాన్ని కాపాడుకునేందుకు సైనిక చర్యకు సిద్ధం

- ఒకవైపు శాంతి ప్రక్రియ జరుగుతుండగా, ఇంకోవైపు అమెరికా సైనిక చర్య సరికాదు
- “ద్వైపాక్షిక పరిష్కారం అందుబాటులో ఉన్నప్పటికీ అమెరికా మాత్రం ప్రతిసారీ నిర్లక్ష్యంగా సైనిక చర్యకు దిగుతోంది
- అమెరికాకు ఇరాన్ హెచ్చరిక

- మిగతా2లో




## మైనార్టీ విద్యార్థుల విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

- మంచి ప్రతిభ కనబరిస్తే ప్రత్యేక ప్రోత్సాహకాలు!
- మైనార్టీలకు సీఎం రేవంత్ సర్కార్ అదిరిపోయే గుడ్‌న్యూస్ చెప్పింది.
- మైనార్టీ విద్యార్థులకు అండగా నిలిచేందుకు ప్రత్యేక డిగ్రీ కాలేజీలు, ఏఐ ట్రైనింగ్, భారీ ప్రోత్సాహకాలు అందించేందుకు సిద్ధమైంది
- హైదరాబాద్‌లో నిర్వహించిన మైనారిటీ సంక్షేమ శాఖ సమీక్షలో ఇందుకు సంబంధించి సీఎం రేవంత్ కీలక నిర్ణయాలు

- మిగతా2లో

# అన్ని విధాలా కొడంగల్ అభివృద్ధి

-మొదటిపేజీ తరువాయి

కొడంగల్ నియోజకవర్గానికి ఇప్పటి వరకూ ఒక్కసారి కూడా మంత్రి పదవి దక్కలేదని గుర్తు చేశారు. కొండగల్ సమస్యల పరిష్కారం కోసం అందరినీ యాచించే పరిస్థితి ఉండేదని, ఇప్పుడు కొడంగల్ ఎమ్మెల్యేనైన తనకు ముఖ్యమంత్రి పదవి దక్కిందని సంతోషం వ్యక్తం చేశారు. కొడంగల్ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.

**లగచర్లను ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నాం**

విద్య, వైద్యం, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను పేదలకు ఇస్తున్నామని సీఎం గుర్తు చేశారు. రాష్ట్రంలో పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామని, కృష్ణా నదీ జలాలతో కొండగల్ భూములు తడవాలని పేర్కొన్నారు. కృష్ణా జలాలు వచ్చే వరకూ మంత్రి దామోదర, శ్రీహరిని నిద్ర పోనీయొద్దని సూచించారు. కొడంగల్‌లో వచ్చిన మార్పులు ప్రజలు గమనించాలని కోరారు. ఈ ప్రాంతంలో అపారమైన సున్నపు గణులు ఉన్నాయని, లగచర్లను ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని గుర్తు చేశారు. నాడు రాష్ట్రం నలుదిక్కులకు వెళ్లి చదువుకునే వాళ్లమని, నేడు రాష్ట్రం నలుదిక్కుల నుంచి కొడంగల్‌కు వచ్చి చదువుకుంటున్నారని కొనియాడారు.

**పేదల సమస్యలు పరిష్కరించేలా కృషి**

2034 వరకూ కొడంగల్‌లో రాజకీయాలు పక్కనపెట్టి పని చేద్దామని నాయకులకు, ప్రజలకు రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. దేశానికే మోడల్‌గా కొడంగల్‌ను తీర్చిదిద్దుతున్నామని, కోస్గీ నుంచి శంషాబాద్‌కు 300 ఫీట్ల రోడ్ వేసుకుంటున్నామని తెలిపారు. దేశంలో గొప్ప పరిశ్రమలు కొడంగల్‌లో పెట్టే ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. గ్రామాల్లో పనులు ఏం కావాలో విచారణ



చేయాలని, మండలానికి ఒక కమిటీ చొప్పున వేసుకోవాలని సూచించారు. కమిటీలు గ్రామాల్లో పర్యటించి సమస్యలు తెలుసుకోవాలని, పేదల సమస్యలు పరిష్కరించేలా అందరూ కృషి చేయాలని వెల్లడించారు. "కొడంగల్ నియోజకవర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేస్తున్నాం. విద్య, వైద్యం, కల్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాలను పేదలకు ఇస్తున్నాం. రాష్ట్రంలో పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం. కృష్ణా నదీ జలాలతో కొండగల్ భూములు తడవాలి. కృష్ణా జలాలు వచ్చే వరకూ మంత్రి దామోదర, శ్రీహరిని నిద్ర పోనీయొద్దు. కొడంగల్‌లో వచ్చిన మార్పులు ప్రజలు గమనించాలి. ఈ ప్రాంతంలో అపారమైన సున్నపు గణులు ఉన్నాయి. లగచర్లను ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నాం. నాడు రాష్ట్రం నలుదిక్కులకు వెళ్లి చదువుకునేవాళ్లం. నేడు రాష్ట్రం నలుదిక్కుల నుంచి కొడంగల్‌కు వచ్చి చదువుకుంటున్నారు. 2034 వరకూ కొడంగల్‌లో రాజకీయాలు పక్కకుపెట్టి పని చేద్దాం. దేశానికే మోడల్‌గా కొడంగల్‌ను తీర్చిదిద్దుతున్నాం'

గతంలో ఈ ప్రాంత పిల్లలు ఇతర ప్రాంతాలకు చదువుకోసం వెళ్లేవారని ఇప్పుడు మాత్రం ఇతర ప్రాంతాల నుంచి చదువుకోసం ఇక్కడికి వస్తున్నారని తెలిపారు. కొడంగల్‌లో వచ్చిన మార్పును ప్రజలు గమనించాలని రాష్ట్ర అభివృద్ధి కోసం రోజుకు 18 గంటలు కష్టపడుతున్నానని సీఎం తెలిపారు. కొడంగల్ బిడ్డ తెలంగాణకు సీఎంగా ఉన్నారని తెలిపారు.వికారాబాద్- కృష్ణా రైల్వే పనులు త్వరలోనే ప్రారంభమవుతాయన్నారు. పక్కనే కృష్ణానది ప్రవహిస్తున్నా గతంలో తాగు, సాగునీరుకు ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడేవారు. కొడంగల్ నారాయణ పేట భూసేకరణ పనులు పూర్తయ్యాయి. త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని త్వరలోనే కృష్ణా జలాలు కొడంగల్‌ని ముద్దాడాలన్నారు.

పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ఎన్నో పథకాలు తీసుకొచ్చిందన్నారు. దేశంలో ఉండే గొప్పగొప్ప పరిశ్రమలు రెండేళ్లలో కొడంగల్‌కు వచ్చాయన్నారు.ఈ ప్రాంత నాయకులు రాజకీయాలు పక్కనబెట్టి ప్రాంత అభివృద్ధి కోసం పాటుపడాలని సీఎం రేవంత్ ఈ సందర్భంగా కోరారు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

కొడంగల్‌లో శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయానికి సీఎం భూమిపూజ చేసిన రేవంత్ రెడ్డి, లగచర్లలో నిర్మించే 430 పడకల ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. దౌల్తాబాద్ వేంకటేశ్వర స్వామి ఆలయం, కోస్గీలో వేణుగోపాల స్వామి ఆలయం, కొడంగల్ నుంచే దౌల్తాబాద్, కోస్గీ ఆలయాల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. భూమిపూజలో మంత్రులు దామోదర రాజనరసింహ, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు రామ్మోహన్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు.

# ఆగస్టు నాటికి మూసీ పునరుజ్జీవ పనులు మొదలు

-మొదటిపేజీ తరువాయి

శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ సమావేశమై ప్రాజెక్టు పురోగతి, నిధుల సమీకరణ, నిర్మాణ పనుల క్యాలెండర్‌పై చర్చించారు. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు డీపీఆర్‌ను మంత్రులకు వివరించిన అధికారులు, ఐదు దశల్లో 55 కిలోమీటర్ల వరకు అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.

**రిటైనింగ్ వాల్స్**

ప్రాజెక్టులో భాగంగా మూసీలో చెత్త తొలగించి శుభ్రపరచడం, రివర్ బెడ్ ప్రొఫైలింగ్ చేయడం, వరద నియంత్రణ కోసం రిటైనింగ్ వాల్స్, నదికి రెండు వైపులా రోడ్లు, ప్రధాన మురుగు నీటి కాలువలు, నీటి నిల్వ కోసం బ్యారేజీలు, నార్సింగి నుంచి గౌరెల్లి వరకు 55 కిలోమీటర్ల మేర ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం, రివర్ ఫ్రంట్ అభివృద్ధి ఉంటాయన్నారు. సుమారు రూ.7.55 వేల కోట్లతో చేపట్టనున్న మొదటి ఫేజ్ నిధుల సమీకరణపై ఆసియా అభివృద్ధి బ్యాంక్‌తో సాంకేతిక, ఆర్థిక చర్చలు విజయవంతంగా ముగిశాయని అధికారులు వివరించారు.

మొదటి ఫేజ్‌లో హిమాయత్ సాగర్ నుంచి బాపుఘాట్ ఉస్మాన్ సాగర్ నుంచి బాపుఘాట్ వరకు 21 కిలోమీటర్ల మేరకు అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. ఉప్పల్ భగాయత్ నుంచి గౌరెల్లి వరకు ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్ తయారీ దశలో ఉందని అధికారులు తెలిపారు. ప్రజల ఆస్తులపై ప్రభావం లేని ఐదు కిలోమీటర్లలో వెంటనే పనులను ప్రారంభించాలని మంత్రులు అదేశించారు. మొదటి ఫేజ్ పనులను ఆగస్టు నాటికి ప్రారంభించి, వచ్చే ఏడాది డిసెంబర్ నాటికి పూర్తి చేసేలా లక్ష్యం పెట్టుకోవాలని మంత్రులు ఆదేశించారు. దీనికి సంబంధించిన పూర్తి క్యాలెండర్‌ను సమర్పించాలని ఉప ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

**విస్తృతంగా ప్రచారం చేయాలి**

పర్యావరణ అనుమతులను తీసుకోవాలని అధికారులకు మంత్రులు చెప్పారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టు కోసం భూమిని



రక్షణ శాఖ నుంచి తీసుకొనే ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. మూసీ పునరుజ్జీవనం వల్ల కలిగే ఉపయోగాలపై నగరంలో విస్తృతంగా ప్రచారం చేయాలని మంత్రులు అధికారులకు సూచించారు. బస్టాండ్లు, మెయిన్ రోడ్లపై హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సినిమా థియేటర్ లో కూడ వీడియోలను ప్రదర్శించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. వివిధ విభాగాల మధ్య సమన్వయం కోసం ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. పురోగతి స్పష్టంగా కనిపించేలా నిర్దేశిత కాలవ్యవధిలో పనుల నిర్మాణం జరగాలని మంత్రి శ్రీధర్ బాబు అధికారులకు సూచించారు. ప్రజాభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని ఎవరికి ఇబ్బంది కలుగకుండ నిర్మాణ పనులను చేపట్టాలన్నారు. సాంకేతికపరమైన అంశాల్లో ఐఐటి, జేఎన్టీయూ నుంచి తగిన సహాకారం తీసుకోవాలని శ్రీధర్ బాబు సూచించారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని నిర్మాణ పనులకు ఆటంకాలు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.

**రబ్బర్ డ్యాంల ఏర్పాటు**

నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను తప్పని సరిగా పాటించేలా నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. మూసీ పునర్జీవం ప్రాజెక్టులో భాగంగా నదిలో పలు చోట్ల చెక్ డ్యాంల తరహాలో రబ్బర్ డ్యాంలను ఏర్పాటు చేయనున్నారు. నీటి నిల్వను పెంచడంతో పాటు జల క్రీడలు, బోటింగ్ సదుపాయాలతో టూరిజం స్పాట్‌లుగా తీర్చిదిద్దేలా ప్రణాళిక చేసినట్లు అధికారులు వివరించారు. ఒబెర్‌మెయర్ స్పిల్‌వే గేట్ టెక్నాలజీ సంస్థ రూపొందించిన రబ్బర్ డ్యాం నమూనాను ప్రజా భవన్ లో మంత్రులు పరిశీలించారు. నాసిక్, ముంబయి నగరాల్లో ఈ సంస్థ నిర్మించిన రబ్బర్ డ్యాంలను అధ్యయనం చేయాలని అధికారులకు మంత్రులు తెలిపారు. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు కేవలం ఒక నది ప్రక్షాళన మాత్రమే కాదని ఒక సామాజిక బాధ్యత అని కేబినెట్ సబ్ కమిటీ స్పష్టం చేసింది. అభివృద్ధి అంటే మనుషులను దూరం చేయడం కాదని వారిని భాగస్వాములను చేయడమేనని పేర్కొంది. మూసీ ప్రాజెక్టును అత్యంత పారదర్శకంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో ముందుకు తీసుకెళ్లాలని అధికారులకు మంత్రివర్గ ఉపసంఘం స్పష్టం చేసింది. ప్రజల్లో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేసి విశ్వసనీయత కల్పించేలా కార్యచరణ ఉండాలని సబ్ కమిటీ ఆదేశించింది. జీవన ప్రమాణాలు మెరుగ్గా : ప్రజా ప్రయోజనాలను కాపాడటమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత తెలిపింది. ప్రజల ఆస్తులు, నిర్మాణాలపై అతి తక్కువ ప్రభావం పడేలా ఆలైన్ మెంట్‌ను మార్చుకోవాలని మంత్రివర్గ ఉపసంఘం సూచించింది. అత్యంత జాగ్రత్తగా ప్రణాళికలు రూపొందించి, ప్రజలకు అసౌకర్యం కలగకుండా ప్రాజెక్టు పనులను చేపట్టాలని అధికారులను ఆదేశించింది. నగర రూపురేఖలు మారడమే కాకుండా పరీవాహక ప్రాంత ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడుతాయని, ప్రజల భాగస్వామ్యంతోనే మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు సాకారం అవుతుందని దిశానిర్దేశం చేసింది. అభివృద్ధి, ప్రజా హితం రెండూ సమాంతరంగా సాగాలని కేబినెట్ సబ్ కమిటి అధికారులకు స్పష్టం చేసింది. సమవేశంలో ఉన్నతాధికారులు జయేశ్ రంజన్, ఈవీ నర్సింహారెడ్డి, కృష్ణ భాస్కర్, అశోక్ రెడ్డి, గౌతమి, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పార్టీని సెట్ చేస్తున్న రేవంత్

**హైదరాబాద్ :** కాంగ్రెస్ పార్టీ లో ఒక సంప్రదాయం ఉంటుంది. అధికారం లేనంతవరకు అధికారం కోసం కొట్లాడుతూ ఉంటుంది. అధికారం దక్కిన తర్వాత పదవుల కోసం ఆ పార్టీలో కొట్లాటలు జరుగుతూ ఉంటాయి. అందువల్లే ఆ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం ఎక్కువగా ఉంటుంది అంటారు. కేవలం రాష్ట్రాలు మాత్రమే కాదు.. కేంద్రంలో కూడా అదేవిధంగా ఉంటుంది. అందువల్లే కాంగ్రెస్ పార్టీని సామాన్య ఓటరు అంతగా నమ్మనిది. కొంతమంది చరిష్మా ఉన్న నాయకులు కాంగ్రెస్ పార్టీకి పెట్టని బలం మాదిరిగా ఉంటారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో ఆ బలం రేవంత్ రెడ్డి రూపంలో కనిపిస్తోంది.కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బలమైన గొంతు గా రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలకు కనిపించారు. అందువల్లే ఆయనను తెలంగాణ ప్రజలు ప్రత్యామ్నాయంగా చూశారు. 2023 ఎన్నికల్లో ఆయన ఆధ్వర్యంలోని కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ స్థానాలు అందించి తెలంగాణ రాష్ట్రాన్ని ఏలమని కోరారు. తెలంగాణ ప్రజలు తీసుకున్న ఈ నిర్ణయం భారత రాష్ట్ర సమితి సుప్రీం కెసిఆర్ కు మింగుడు పడలేదు. అయినప్పటికీ ప్రజా తీర్పును శిరసా వహించాల్సి ఉంటుంది కాబట్టి తప్పలేదు.తెలంగాణ రాష్ట్ర పగ్గాలు దక్కిన తర్వాత రేవంత్ రెడ్డికి అంత ఈజీగా ఏదీ లేదు. స్వపక్షంలోనే విపక్షం లాగా పరిస్థితి ఎదురయింది. సొంత పార్టీ నేతలు ఇబ్బంది పెట్టారు. ప్రత్యర్థి పార్టీలకు లీకులు కూడా ఇచ్చారు. ప్రభుత్వ పాలసీలను వివాదాస్పదం చేశారు. దీంతో అనేక రకాల వివాదాలు రేవంత్ రెడ్డిని చుట్టుముట్టాయి. ఎప్పుడైతే రేవంత్ రెడ్డి వరుస ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించడం మొదలుపెట్టారో.. అప్పుడే పరిస్థితి మారిపోయింది.



అధిష్టానం కూడా రేవంత్ రెడ్డికి సరెండర్ అయిపోయింది.. దీంతో రేవంత్ రెడ్డి పార్టీ మీద పట్టు సాధించారు. తోక జాడిస్తున్న కొంతమంది పార్టీ పెద్దలకు చుక్కలు చూపించడం మొదలుపెట్టారు. దీంతో పార్టీలో రేవంత్ పెత్తనం పెరిగిపోయింది.ఇప్పుడు ప్రభుత్వంలో కూడా రేవంత్ తన దూకుడు తనం చూపిస్తున్నారు. సంక్షేమ పథకాల విషయంలో ఏమాత్రం వెనకడుగు వేయడం లేదు. ఇప్పటికే ఇందిరమ్మ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా రికార్డు స్థాయిలో గృహాలను నిర్మించారు. ఇంకా రెండవ దశ, మూడోదశలో కూడా గృహాలు మంజూరు చేస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారు. దివ్యాంగులకు.. త్రిచక్ర వాహనాలను పంపిణీ చేశారు. రైతులకు సంబంధించి పంట పెట్టుబడి సాయం విషయంలో కాస్త ఇబ్బందులు ఎదురవుతున్నప్పటికీ.. వాటిని కూడా అధిగమించే ప్రయత్నం చేస్తున్నారు. సన్న ధాన్యం పండించే రైతులకు బోనస్ ఇస్తున్నారు. ఇవే కాకుండా త్వరలో చౌక దుకాణంలో ప్రజలకు జొన్నలు కూడా ఇచ్చే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది.. సంక్షేమ పథకాల విషయంలో కొత్త ఒరవడి సృష్టిస్తున్న రేవంత్.. పార్టీ పరంగా నామినేటెడ్ పదవుల విషయంలో కూడా అదే జోరు చూపిస్తున్నారు. ఇప్పటికే ఆయా కులాలకు కార్పొరేషన్లను కేటాయించారు. పదవులు కూడా భర్తీ చేశారు. త్వరలో మిగతా పోస్టులను కూడా భర్తీ చేస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇలా చెప్పుకుంటూ పోతే రేవంత్ రెడ్డి అన్నిటిని సెట్ రైట్ చేసుకుంటూ వస్తున్నారు.దీర్ఘకాల సమస్యగా ఉన్న ఆర్టీసీ కి కొత్త దారిని చూపించారు రేవంత్. అధికారులతో ఒక కమిటీని ఏర్పాటు చేశారు. ఆర్టీసీ కార్మికులకు బకాయిలను చెల్లించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అంతేకాదు వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించేందుకు ఉన్న సమస్యలు మొత్తం అధిగమించాలని అధికారులకు సూచనలు చేశారు. అతి త్వరలో ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం ఖాయమని రేవంత్ సంకేతాలు ఇస్తున్నారు. రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల విషయంలోనూ రేవంత్ ఉదారత చూపిస్తున్నారు. అందువల్లే ఉద్యోగులు ఇటీవల ఆయనను సన్మానించారు. ప్రభుత్వ పరంగా ఉన్న బకాయిలను ప్రతినెల 6వేల కోట్ల చొప్పున చెల్లించేందుకు రేవంత్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. తద్వారా ఉద్యోగుల సమస్యకు ఒక పరిష్కారాన్ని చూపించారు. పిఆర్సి.. ఇతర సమస్యలను కూడా త్వరలోనే పరిష్కరిస్తామని రేవంత్ పేర్కొన్నారు. పెరిగిపోయిన అప్పులు.. రాబడి విషయంలో ఏదో అవుతున్న సవాళ్లు.. ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు.. ఇన్ని రకాల సమస్యలు ఉన్నప్పటికీ రేవంత్ సావధానంగా వెళ్తున్నారు. తన కాళ్లలో పుల్లలు వేస్తున్నప్పటికీ వాటిని ఏరుకుంటూ ధైర్యంగా ముందుకు సాగుతున్నారు. ఇదే దూకుడు కనక రేవంత్ కొనసాగిస్తే ఖచ్చితంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి ని మించిన స్థాయిలో కాంగ్రెస్ పార్టీలో పేరు తెచ్చుకుంటారని కార్యకర్తలు అంటున్నారు.

## కాంగ్రెస్ పాలనలో రైతులు, విద్యార్థులు ఆగమవుతున్నారు

-మొదటిపేజీ తరువాయి

నిలదీశారు. బీఆర్ఎస్ ఆందోళనతో కాంగ్రెస్ ఆగమైతుందని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం బావుసింగ్ భూక్య తండాలో శుక్రవారం జరిగిన జగదాంబ మాత సేవాలాల్ మహరాజ్ విగ్రహ ప్రతిష్ట వేడుకల్లో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. గతంలో మాదిరిగా వీర్నపల్లిలో కంటి వెలుగు శిబిరాలు ఏర్పాటు చేస్తామని కేటీఆర్ తెలిపారు. మన ప్రభుత్వం లేకున్నా గ్రామాలను అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. మనకు మళ్లీ మంచిరోజులు తిరిగి వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుంది.. రైతులకు మేలు జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్‌ది దండుపాళ్యం ముఠా అని విమర్శించారు. మేడారం అభివృద్ధి పనుల్లో వాటాల కోసం మంత్రులు కొట్లాడుకున్నారని గుర్తుచేశారు. ఏ ఊరికి వెళ్లినా మళ్లీ కేసీఆర్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. ఒక్క ఓటు తప్పునకు ఐదేళ్ల శిక్ష తప్పదని.. ఓపిక పట్టాలని సూచించారు. ఇవాళ ఏవారం.. రేపు ఏవారం తప్ప బీజేపీ వాళ్లకు ఏమీ తెలియదని కేటీఆర్ ఎద్దేవా చేశారు. బండి సంజయ్ కాదు.. తొండి సంజయ్ అని విమర్శించారు. బండి సంజయ్ ఎక్కడైనా ఒక బడి, ఒక గుడి కట్టించారా అని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో యాదాద్రిని అద్భుతంగా నిర్మించామని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో భూముల విలువ పడిపోయిందని అన్నారు.

## నిప్పుల కొలిమిలా తెలంగాణ..

-మొదటిపేజీ తరువాయి

ఆరెంజ్ అలెర్ట్ జారీ చేస్తూ అధికారులు ప్రజలను అప్రమత్తం చేశారు. ప్రధానంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఎండల తీవ్రత అత్యధికంగా ఉండనుంది. ఆదిలాబాద్, నిర్మల్, జగిత్యాల, నిజామాబాద్, కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాల్లో భానుడి భగభగలు మొదలయ్యాయి. ఈ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీలు అదనంగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. మే నెల ద్వితీయార్థంలో ఉండాల్సిన వేడి ఇప్పుడే కనిపిస్తుండటంతో జనం బెంబేలెత్తిపోతున్నారు. ఈ నెల 12వ తేదీ నాటికి ఎండలు పతాక స్థాయికి చేరుతాయని అంచనా. ఉమ్మడి నల్గొండ మరియు ఖమ్మం జిల్లాలు మినహా రాష్ట్రంలోని దాదాపు అన్ని జిల్లాలకు వాతావరణ కేంద్రం ఆరెంజ్ అలెర్ట్ ఇచ్చింది. దీని అర్థం కేవలం ఎండ మాత్రమే కాదు, తీవ్రమైన వడగాల్పులు (నమ్ ఝుజవం) వీచే ప్రమాదం ఉందని హెచ్చరిక. మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయటకు రావడం ప్రాణసంకటంగా మారే అవకాశం ఉంది.

**వైద్యుల సూచనలు -- తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

తీవ్రమైన ఎండల నేపథ్యంలో ఆరోగ్య నిపుణులు పలు సూచనలు చేస్తున్నారు:

నీరు ఎక్కువగా తాగాలి: దాహం వేయకపోయినా తరచూ నీళ్లు తాగుతూ ఉండాలి.

ద్రవ పదార్థాలు ముఖ్యంగా కొబ్బరి నీళ్లు, మజ్జిగ, ఓఆర్ఎస్ వంటి ద్రవ పదార్థాలు తీసుకోవడం వల్ల డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉండవచ్చు.

వదులుగా ఉండే కాటన్ దుస్తులు ధరించడం శ్రేయస్కరం. బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగు లేదా టోపీ తప్పనిసరిగా వాడాలి.

ముఖ్యంగా వృద్ధులు, చిన్న పిల్లలు, గర్భిణీలు ఎండ వేడికి త్వరగా ప్రభావితం అవుతారు కాబట్టి, వారు మరింత జాగ్రత్తగా ఉండాలి.

రాబోయే మూడు నాలుగు రోజుల పాటు వాతావరణం ఇలాగే నిప్పుల కొలిమిలా మారనుంది. ఇప్పటికే పలు ప్రాంతాల్లో నీటి ఎద్దడి కూడా మొదలవ్వడంతో, ఎండల తీవ్రత సామాన్య ప్రజల జీవనగతిపై తీవ్ర ప్రభావం చూపుతోంది. అధికారుల సూచనలు పాటిస్తూ, అప్రమత్తంగా ఉండటమే ప్రస్తుతానికి అత్యుత్తమ మార్గం.

## మైనార్టీ విద్యార్థుల విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో మైనార్టీ విద్యార్థుల కోసం ప్రత్యేక డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. సంప్రదాయ కోర్సులతో పాటు స్కిల్ డెవలప్‌మెంట్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ శిక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు. విద్య పూర్తయ్యాక ఉద్యోగ అవకాశాలు పెరిగేలా కోర్సులు రూపొందించాలని సీఎం అధికారులకు సూచించారు. యువత స్వయం ఉపాధి దిశగా ఎదగడానికి అవసరమైన శిక్షణ అందించాలని స్పష్టం చేశారు. ప్రతిభ కనబరిచిన మైనార్టీ విద్యార్థులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వాలని సీఎం నిర్ణయించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు అమలు చేస్తున్న తరహాలోనే మైనార్టీ విద్యార్థులకు కూడా ప్రత్యేక పథకం తీసుకురావాలని ఆదేశించారు. గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 పరీక్షల్లో ఎంపికైన మైనార్టీ అభ్యర్థులకు శాఖలో బాధ్యతలు అప్పగించే అంశాన్ని కూడా సీఎం ప్రస్తావించారు. శాఖ కార్యక్రమాలపై వారికి ప్రత్యక్ష అవగాహన కల్పించాలని సూచించారు. ఇమామ్‌లు, మౌజమ్‌లకు ఇచ్చే గౌరవ వేతనాలు ఆలస్యం కాకుండా క్రమం తప్పకుండా విడుదల చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. మైనార్టీ పాఠశాలల్లో ఆధునిక బోధన విధానాలు అమలు చేయాలని చెప్పారు. ఇదిలా ఉండగా డీజిల్, పెట్రోల్ ఆటోలను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చే రీట్రోఫిట్టింగ్ ప్రణాళికను కూడా సీఎం వెల్లడించారు. దీంతో ఆటో డ్రైవర్ల ఇంధన ఖర్చులు తగ్గి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని అభిప్రాయపడ్డారు. అలాగే మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధిలో భాగంగా గుడి, మసీదు, చర్చి, గురుద్వారా నిర్మాణాలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. తెలంగాణ గంగా జమునా తెహ్‌జీబ్ ప్రతిబింబించేలా ఈ నిర్మాణాలు ఉండాలని పేర్కొన్నారు. భారతీయ సంస్కృతులు, మతాల విశిష్టతను తెలియజేసే అధ్యయన కేంద్రాలుగా ఈ కట్టడాలను అభివృద్ధి చేయాలని సీఎం ఆకాంక్షించారు.

## మొక్కజొన్న రైతుల కష్టాలు ఇంతింతకాదయా..

### వేధిస్తున్న గన్ని సంచుల కొరత

**మహబూబ్ నగర్ :** రోజుల తరబడి ధాన్యం విక్రయానికి రైతులు ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది. ఆరుగాలం కష్టించి పండించి న మొక్కజొన్న పంటను అమ్ముకునేందుకు రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలో ఎన్నడూ లేని విధంగా ఈసారి మొక్కజొన్న సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగినప్పటికీ, అందుకు అనుగుణంగా అధికారులు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.మార్క్‌ఫెడ్ ద్వారా పీఏసీఎస్ ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోళ్లు ప్రారంభించినప్పటికీ గన్ని సంచుల కొరత, కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిల్వ చేసేందుకు సరిపడ గోదాములు లేకపోవడంతో కొనుగోలు ప్రక్రియ లో తీవ్ర జాప్యం జరుగుతోంది. దీంతో ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రూ. 2400 రైతులకు పూర్తిస్థాయిలో అందడం లేదు.హమాలీ, రవాణా ఖర్చులు అధికంగా ఉండటంతో పాటు సకాలంలో దిగుమతులు జరగక రైతులు మరింత ఇబ్బందులు పడుతున్నారు.దీంతో అనేక మంది రైతులు ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరలకు మొక్కజొన్న విక్రయిస్తున్నారు. మరికొందరు రూ.25 నుంచి రూ.30 వరకు చెల్లించి బయట గన్ని బ్యాగులను కొనుగోలు చేస్తున్నారు , ధాన్యం నింపినచోట అమాలికి బస్తాకు రూ 25లు, దిగుమతి వద్ద కూడా ఒక్కో బస్తాకు అదనంగా రూ.5 వసూలు చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఒక క్వింటాల్కు సుమారు రూ.200 నుంచి రూ.300 వరకు అదనపు భారం పడుతోందని తెలిపారు.మండలానికి ఒకే కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడంతో రైతులు అధికారులు సూచించిన గోదాములకు ధాన్యం తరలించాల్సి వస్తోంది.అక్కడ దిగుమతికి నాలుగు నుంచి ఐదు రోజుల సమయం పడుతుండటంతో రవాణా ఖర్చులు మూడింతలు అవుతున్నాయని రైతులు వాపోతున్నారు. రాత్రింబవళ్లు రోడ్లపైనే గడుపుతున్నప్పటికీ, గోదాముల్లో స్థలం లేదంటూ ఒకచోటు నుంచి మరొకచోటుకు పంపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్కడికి వెళ్లాక మళ్లీ వరుసలో నిలబడాల్సి రావడంతో మరింత సమయం వృథా అవుతోంది. ఒక ట్రాక్టర్ ధాన్యం దిగుమతికి సుమారు వారం రోజుల సమయం పడుతోందని రైతులు చెబుతున్నారు.దీంతో అద్దె ట్రాక్టర్లపై ధాన్యం తీసుకువచ్చిన రైతులు కిరాయిలు చెల్లించలేక సతమతమవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులకు సమీపంలోని గోదాములకే ధాన్యం తరలించేలా చర్యలు తీసుకోవాలని, గన్ని సంచులు సకాలంలో అందించి రైతులపై పడుతున్న అదనపు ఆర్థిక భారాన్ని తగ్గించాలని కోరుతున్నారు.

## పెద్ద పెండ్యాల గ్రామంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి.





**సి కె న్యూస్ మే 8 శుక్రవారం హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:**ధర్మసాగర్ మండలం పెద్ద పెండ్యాల గ్రామంలో పలు అభివృద్ధి పనుల ప్రారంబోత్సవానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో 3కోట్ల రూపాయల కూడా నిధులతో నిర్మించిన సిసి రోడ్డు, 48లక్షలతో నిర్మించిన సిసి రోడ్లు, ఎస్సి, రజక కమ్యూనిటీ హాల్లు , ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ ప్రహరీ గోడ మొత్తం 3కోట్ల 62లక్షల విలువైన అభివృద్ధి పనులతో పాటు ఇందిరమ్మ ఇళ్లను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు పెద్ద పెండ్యాల గ్రామ సర్పంచ్, వార్డ్ మెంబర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో, వైద్య శిబిరం,

- పాడి రైతులకు అవగాహన, పశువులకు చికిత్స
- పశువుల సంరక్షణే ధ్యేయం: చేగుంటలో ఘనంగా పశువైద్య శిబిరం, దూడల ప్రదర్శన
- చేగుంట ఉపసర్పంచ్ మొహమ్మద్ రఫీ పిలుపు



**మే 08 (సీ కే న్యూస్) చేగుంట /**చేగుంట తెలంగాణ ప్రభుత్వ ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక, 99 రోజుల కార్యక్రమంలో భాగంగా చేగుంట పట్టణ ప్రాథమిక పశువైద్య కేంద్రంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం "సమగ్ర పశుసంవర్ధక చికిత్స, అవగాహన శిబిరం" అత్యంత ఘనంగా నిర్వహించబడింది. దుబ్బాక నియోజకవర్గ స్థాయి సమావేశంగా జరిగిన ఈ వేడుకలో చేగుంట గ్రామ ఉపసర్పంచ్ మొహమ్మద్ రఫీ ముఖ్య అతిథిగా పాల్గొని పశువులకు అవసరమైన మందులు పంపిణీ చేయడంతో పాటు ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన దూడల ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశాభివృద్ధిలో పశుసంపద వెలకట్టలేనిదని, ఆవును భారత జాతీయ జంతువుగా ప్రకటించి కరెన్సీ నోట్లపై దాని చిత్రాన్ని ముద్రించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు; అలాగే మాంసం ఎగుమతులను తక్షణమే నిలిపివేసి, పశుగ్రాసం, ఇన్సూరెన్స్‌పై రైతులకు సబ్సిడీలు పెంచి పాడి పరిశ్రమను ఆదుకోవాలని కోరారు. అనంతరం మండల పశువైద్య అధికారి డాక్టర్ బి. కావ్య, లైవ్ స్టాక్ అసిస్టెంట్ జి. రాజు మాట్లాడుతూ, వానాకాలం పంటలకు ముందు పశువుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, ముఖ్యంగా వేసవి తీవ్రత దృష్ట్యా పశువులకు వడదెబ్బ తగలకుండా చల్లని గాలి, స్వచ్ఛమైన నీరు అందించాలని సూచించారు. గర్భకోశ వ్యాధుల చికిత్సతో పాటు వేసవి యాజమాన్య పద్ధతులపై రైతులకు సమగ్ర అవగాహన కల్పించిన ఈ కార్యక్రమంలో లైవ్ స్టాక్ అసిస్టెంట్ ఏ. రాజు, గోపాలమిత్రలు ప్రశాంత్, రాజమణి, రైతులు రఘుపతి, నాగరాజు, మల్లేశం, రాములు, నర్సింలు, అబ్బు, భవాని, దేవలక్ష్మి, తిరుపతమ్మ, రైతులు పాల్గొన్నారు.

## లీగల్ ఎయిడ్ కౌన్సిల్ గా సీనియర్ న్యాయవాది ఎం. వి.రమణ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మే 08,**భద్రాచలం ప్రథమ శ్రేణి జ్యూడిషియల్ కోర్ట్ నందు లీగల్ ఎయిడ్ కౌన్సిల్ గా సీనియర్ మహిళా న్యాయవాది ఎం. వి. రమణ ని జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ మరియు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి ఎస్. సరిత నియమించారు. ఎం. వి.రమణ ఈ పదవిలో మూడు సంవత్సరాల పాటు కొనసాగుతారు. నిరుపేద కక్షిదారులకు న్యాయ సహాయం అందిస్తానని, ప్రజలలో న్యాయ అవగాహన పెంపొందించుట కు కృషి చేస్తానని, తనని లీగల్ ఎయిడ్ కౌన్సిల్ గా నియమించిన జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీస్ చైర్మన్ కి, భద్రాచలం జ్యూడిషియల్ ప్రథమశ్రేణి న్యాయ మూర్తి శివ నాయక్ కి, సీనియర్ న్యాయవాదులకు ఎం. వి. రమణ కృతజ్ఞతలు తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొడాలి శ్రీనివాసన్, ప్రధాన కార్యదర్శి పి. శ్రీనివాసాచారి, సీనియర్ న్యాయవాదులు ఎం. వి. రమణారావు, నండూరి శ్రీనివాస్, పలివెల నర్సింహా రావు,గొడపర్తి నాగరాజు, విద్యాసాగర్,గణపతి రావు, చైతన్య, శ్రీమన్నారాయణ, రావి రామ్ మోహన్, పేరాల నాగరాజు, పామరాజు తిరుమల రావు, కిషోర్, అవులూరి సత్యనారాయణ, సంకా నర్మద, లలిత, తరుణీ, రజని, పేరాల వెంకటేశ్వర్లు తదితర న్యాయవాదులు ఎం. వి. రమణ కి అభినందనలు తెలిపారు.

# ధాన్యం కొనుగోలులో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలి.

- జిల్లా కలెక్టర్ అంకిత్
- సుజాతనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ అంకిత్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మే 08,**సుజాతనగర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, రైతులకు కల్పిస్తున్న సౌకర్యాలు, కొనుగోలు ప్రక్రియపై సమగ్రంగా ఆరా తీశారు. మొదటగా సుజాతనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలను సమగ్రంగా పరిశీలించారు. ఔట్ పేషెంట్ విభాగం, ఇన్ పేషెంట్ విభాగం, మందుల గది, సిబ్బంది హాజరు నమోదు పత్రాలు, ఔట్ పేషెంట్ రిజిస్టర్‌ను పరిశీలించి రోజువారీగా నమోదవుతున్న కేసుల వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

రక్తపరీక్షలు, ఇతర నిర్ధారణ పరీక్షల నిర్వహణ, ల్యాబ్ సేవల పరిస్థితి, పరీక్షల ఫలితాలను రోగులకు సమయానికి అందిస్తున్న విధానంపై ఆరా తీశారు. మందుల నిల్వ గదిని పరిశీలించి అందుబాటులో ఉన్న మందుల స్టాక్, అవసరమైన మందుల లభ్యత, రికార్డుల నిర్వహణను తనిఖీ చేశారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, వార్డులు, మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయాలను ఎప్పటికప్పుడు శుభ్రపరిచేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రోగులకు పరిశుభ్రమైన వాతావరణంలో మెరుగైన వైద్య సేవలు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, రోగులతో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని, అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సిబ్బంది సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని తెలిపారు.

అనంతరం సుజాతనగర్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో జరుగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియ, నిల్వలు, రైతులకు కల్పిస్తున్న సౌకర్యాలు, రవాణా ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో నిల్వ ఉన్న ధాన్యం, మొక్కజొన్న నిల్వల వివరాలను పరిశీలించి కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి జాప్యం చోటుచేసుకోకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ధాన్యం తేమ శాతాన్ని స్వయంగా పరిశీలించి నాణ్యత ప్రమాణాలపై ఆరా తీశారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని వెంటనే తూకం వేసి కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని, రైతులు రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల వద్ద వేచి ఉండే పరిస్థితి రాకుండా చూడాలని సూచించారు.

కొనుగోలు కేంద్రానికి వచ్చిన రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. మొక్కజొన్న తరలింపునకు తగినన్ని లారీలు అందుబాటులో లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. లోడింగ్, రవాణా సమస్యల కారణంగా మొక్కజొన్న కేంద్రంలోనే నిల్వ ఉండిపోతుందని వివరించారు. దీనిపై స్పందించిన కలెక్టర్ వెంటనే తగినన్ని లారీలు ఏర్పాటు చేసి రవాణా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

పి.ఆర్-126 రకం ధాన్యంలో "పిన్ పాయింట్ డ్యామేజ్" ఉన్నదనే కారణంతో రైస్ మిల్లర్లు ధాన్యాన్ని స్వీకరించడం లేదని రైతులు వివరించగా, దీనిపై రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. రైతుల ధాన్యం ఎక్కడా నిల్వ ఉండకుండా సంబంధిత అధికారులు సమన్వయం తో పనిచేయాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఎంతో శ్రమించి పండించిన ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో అవసరమైనన్ని గన్నీ బ్యాగులు, టార్పాలిన్లు, తాగునీరు, తేమ కొలిచే పరికరాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు.

కొనుగోలు కేంద్రాల్లో అధికారులు నిరంతరం అందుబాటు లో ఉండి రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ధాన్యం రవాణా, నిల్వ, లోడింగ్ తదితర అంశాలలో సమన్వయంతో పనిచేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఈ పరిశీలనలో తహసీల్దార్ కృష్ణ ప్రసాద్, ఎంపీడీవో భారతి, వైద్య అధికారులు డాక్టర్ రమేష్ కొనుగోలు కేంద్రం అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాల్లో మద్యం నిల్.. బెల్ట్ షాపుల్లో మద్యం ఫుల్...




- దుమ్ముగూడెం మద్యం సిండికేట్ పై పలు వార్తలు వచ్చినా ఎందుకు అధికారులు చర్యలు తీసుకోవటం లేదు..?
- ప్రతి క్వార్టర్ సీసాపై సిండికేట్ పేరుతో 20రూ నుండి 30రూ అధిక వసూళ్లు.
- సిండికేట్ యాజమాన్యానికి జిల్లా ఎక్సైజ్ శాఖ సహకరిస్తుందా..?
- పత్రికా మీడియా మిత్రులు పలు వార్తలు చిత్రీకరించి సమాచారం ఇచ్చిన ఎందుకు పట్టించుకోవడం లేదు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మే 08,**దుమ్ముగూడెం మండలం పరిధిలో ఉన్నటువంటి మూడు వైన్ షాప్ దుకాణాలు మద్య ప్రజలకు పెనుబారం లాగా మారారు. అధికారకంగా మూడు చోట మద్యం దుకాణాలు ఉండగా అవి పేరుకే. మూడు మద్యందుకాణాలు సిండికేట్ గా మారి 2 చోట్ల అసలు షాపులే తెరవకొండ ఆ షాపులకి రావాల్సిన మద్యం మొత్తం మొలకపాడు ఒకటో నెంబర్ షాపు వద్ద ఉంచి మద్యం సిండికేట్ నిర్వహిస్తున్నారు. అదే కాకుండ ప్రతి క్వార్టర్ సీసాపై ప్రతి బీరు సీసాపై 20 నుంచి 30 రూపాయలు అధిక ధరలతో వసూళ్లు చేస్తున్నారు. మద్యం ప్రియులు ఎంతో ఆశగా మద్యాన్ని సేవిద్దాం అని వైన్ షాపుల వద్దకు వెళ్తే వాళ్ళ జోబుకి చిల్లు పెట్టి వాళ్ల జేబులు నింపుకుంటున్నారు. పలుమార్లు స్థానికులు మద్యప్రియులు పత్రిక సోదరులు ఎక్సైజ్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో ఎక్సేంజ్ శాఖ అధికారులకు పలు అనుమానాలు వచ్చే వ్యవధిలో వారికి ముడుపుల రూపంలో అందుతున్నాయని మద్య ప్రియులు చర్చించుకుంటున్నారు.

**అన్ని బ్రాండ్లు బెల్ట్ షాపులోనే......!**

చెప్పులకు సిండికేట్ మాఫియాతో వైన్ షాపులో దొరకని బ్రాండ్లు బెల్ట్ షాపులోని దర్శనమిస్తున్నాయి. మద్య తరగతి రోజువారి కార్మికులు అధికంగా సేవించే మద్యం బెల్ట్ షాపులోనే ఒక్కో క్వార్టర్పై 60 నుండి 80 రూపాయలు అధికంగా అమ్ముతున్న ఎక్సైజ్ శాఖ చూసి చూడనట్టు ఎవరు ఇస్తుంది. అంతేకాకుండా గుడి బడి అంటూ ఏ తేడా లేకుండా విద్యాసంస్థల అతి సమీపంలో దేవాలయాల పక్కనే బెల్ట్ షాపులు విచ్చలవిడిగా నిర్వహిస్తున్న పట్టించుకునే నాధుడే లేరని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

తెలంగాణకి సరిహద్దుగా ఉన్న దుమ్ముగూడెం మండలంలో చత్తీస్గడ్, ఒరిస్సా నుండి నాసిరకపు జీరో సరుకు దుమ్ముకోవడానికి తలలి వస్తుందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కల్తీ మద్యం సేవించి మందుబాబుల ఆరోగ్యం క్షీణిస్తున్న సిండికేట్ మీద ఉన్న ప్రేమతో ఎక్సైజ్ అధికారులు చూసి చూడనట్టే వివరిస్తున్నారని పలువురు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు.

**పత్రికలలో కథలను వచ్చిన స్పందించని అధికారులు**

మద్యం మాఫియా పై ఫిర్యాదు చేస్తే విచారణ చేపడతామని ప్రకంబాలు పలికే ఎక్సెఎన్ శాఖ అధికారులు దుమ్ముగూడెంలో జరుగుతున్న మద్య మాఫియా పై సామాజిక మాధ్యమాలలో పత్రికలలో కథనాలు వచ్చిన స్పందించకపోవడం విడ్డూరంగా ఉంది. గల్లి గల్లి లో బెల్ట్ షాపు నిర్వహిస్తూ శాంతిభద్రతలకు విగాథం కలిగిస్తున్న పోలీస్ శాఖ కూడా చూసి చూడనట్టు వివరించడంతో మద్యం మాఫియా హద్దు అదుపు లేకుండా పెట్రేగిపోతుంది. ఎక్సైజ్ శాఖ నిర్లక్ష్యం వీడకుంటే పెద్ద ఎత్తున ఉద్యమించేందుకు పలు ప్రజాసంఘాలు సిద్ధమవుతున్నాయని తెలుస్తుంది. ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ మత్తు నిద్ర వదిలి మద్యం మాఫియా బెల్టు తీస్తారా లేదా అన్నది వేచి చూడాల్సింది

## సెన్సెస్ - 2027 మొదటి దశ ఇండ్ల గణనకు సహకరించాలి : చేగుంట తాసిల్దార్ శివ ప్రసాద్




**మే 08 (సీ కే న్యూస్) చేగుంట** చేగుంట మండలంలోని చందాయి పేట గ్రామంలో సెన్సెస్ 2027 మొదటి దశలో భాగంగా మే 11 నుంచి ప్రారంభమయ్యే ఇండ్ల గణన గురించి గ్రామస్థులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా సెల్ఫ్ ఎనిమరేషన్ చేసుకోవాలని వారికి సూచించారు. ఇండ్ల గణనకు ప్రభుత్వ పథకాలకు ఎటువంటి సంబంధం లేదని,ఏనిమరేటర్స్ కు ఖచ్చితమైన సమాచారం ఇచ్చి సహకరించాలని, ఆధార్ కార్డు నెంబర్ గాని, ఓటిపి కానీ చెప్పవలసిన అవసరం లేదని, ఇంటి నంబరు, ఇంటికి సంబంధించిన విషయాలు మాత్రమే చెప్పాలి అని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఓ భూమేష్ , సర్పంచ్ తాలూకా మహేశ్వరీ సాయి బాబా, ఉప సర్పంచ్ పబ్బ నగేష్, ఫీల్డ్ ట్రైనర్ చల్లా లక్ష్మణ్,కార్యదర్శి కృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ బుడ్డ ప్రదీప్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొజామిల్, వార్డ్ మెంబెర్ డప్పు ఉమా రాణి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# సెన్సస్--2027 నిర్వహణలో అధికారులు సమన్వయంతో పనిచేయాలి.




- డీసీఓ భారతి హోళీకేరి.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 08,**రాష్ట్రంలో సెన్సస్--2027 కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేసి, ఎటువంటి పొరపాట్లు లేకుండా ప్రక్రియను పూర్తి చేయాలని డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ ఆపరేషన్స్ (డీసీఓ) భారతి హోళీకేరి అధికారులకు పలు సూచనలు జారీ చేశారు.

శుక్రవారం హైదరాబాదు నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, ఛార్జ్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డీసీఓ భారతి హోళీకేరి మాట్లాడుతూ సెన్సస్--2027 కార్యక్రమం దేశ ప్రణాళికా రూపకల్పనకు కీలకమైందని తెలిపారు. జనగణనకు సంబంధించిన పెండింగ్ పనులను నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని ఆదేశించారు.ప్రస్తుతం కొనసాగుతున్న సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలని తెలిపారు. డేటా నమోదు సమయంలో ఎటువంటి లోపాలు చోటుచేసుకోకుండా నిరంతర పర్యవేక్షణ నిర్వహించాలని, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో సాంకేతిక సహాయం అవసరమైన వారికి తగిన సహకారం అందించాలని సూచించారు.

ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్ల నియామక ప్రక్రియను పూర్తి చేసి, వారికి సమగ్ర శిక్షణ అందించాలని ఆదేశించారు. సెన్సస్‌కు అవసరమైన మాన్యువల్స్, సూపర్వైజర్ కిట్స్, మ్యాప్స్ తదితర సామగ్రి పంపిణీపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. అదనపు రిజర్వ్ సిబ్బందిని కూడా సిద్ధంగా ఉంచాలని సూచించారు.

ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్‌లో ఐ డి ఓ సి కార్యాలయం క్యాంపు కార్యాలయం నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ జిల్లాలో సెన్సస్--2027 ఏర్పాట్లను విస్తృత స్థాయిలో చేపట్టామని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం అన్ని శాఖల సమన్వయంతో కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్ల ఎంపిక, శిక్షణ కార్యక్రమాలు, ఫీల్డ్ స్థాయి పర్యవేక్షణ తదితర అంశాలను ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తున్నామని తెలిపారు . అనంతరం సెన్సస్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని, డేటా ఖచ్చితత్వంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు.

ఈ సమావేశంలో సిపిఓ సంజీవరావు, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుజాత సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సొంతింటి కల నెరవేర్చిన ప్రభుత్వం

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** సీతంపేట గ్రామంలో కంచర్ల సైదులు-- సునీత కుమారి దంపతులు నుతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో సర్పంచ్ ఆళ్ల మణి మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వరావు పాల్గొన్నారు

ఈ సందర్భంగా అంబటి వెంకటేశ్వరరావు మాట్లడుతూ ప్రభుత్వం కల్పించినా ఇందిరమ్మ ఇంటి అవకాశాని సద్వినియోగం చేసుకుని త్వరగా ఇంటి నిర్మాణం పుర్తి చేసుకుని గృహ ప్రవేశం చేసిన సైదులు సునిత దంపతులకు శుభాకంక్షాలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అద్యక్షుడు కొత్తపల్లి బసవయ్య, ఆళ్ల పానకాలరావు,ఆళ్ల రవీంద్ర,కాటమనేని పుల్లయ్య ,నెల్లూరి రమేష్ సిలివేరు సైదులు ,తటుకూరి పానకాలరావు , నరసింగుల చిన్న బిక్షం, ఆళ్ల అజయ్ , నారపోగు మల్లయ్య,రాగ వెంకట్రావు ,జాల శీను, కంచర్ల పూర్ణ వెంకయ్య,ఏటుకూరు రవి, మేడ త్రివేణి,ఎర్రగాని వెంకటేశ్వర్లు, బయ్యన సుభాష్ ,గ్రామస్తులు పాల్గున్నారు




## పువ్వాళ్ల దుర్గాప్రసాద్ ని సన్మానించిన చింతకాని మండల కాంగ్రెస్ నాయకులు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**కాంగ్రెస్ పార్టీకి దీర్ఘకాలంగా అంకితభావంతో సేవలు అందిస్తూ, తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కి నమ్మినబంటుగా నిలిచిన సీనియర్ నాయకులు, ఖమ్మం జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ ని తెలంగాణ ప్రభుత్వం ాఖణాూ చైర్మన్ గా నియమించిన సందర్భంగా చింతకాని మండల కాంగ్రెస్ నాయకులు వారిని కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించి ఇంకా ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో.. జిల్లా కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన గోపి, మత్కేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల నాగార్జున, జగన్నాధపురం కాంగ్రెస్ నాయకులు తాళ్లూరి రమేష్, ఇతరులు పాల్గొన్నారు

## మత్స్యశాఖ అక్రమ నీటి విడుదలపై జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ ను కలచిన చిన్నమండవ గ్రామ రైతులు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండలం చిన్నమండవ గ్రామంలో పెద్దచెరువు వద్ద అక్రమ నీటి విడుదల చేస్తున్నారని అట్టి మత్స్యశాఖ మరియు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులపై చర్య తీసుకోగలరని జిల్లా కలెక్టర్ దివాకర్ గారిని కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది.. పెద్ద చెరువుల నీటిని విడదలు చేయడం వలన పంటలు పండించుకోవాలంటే రైతులకు రాబోయే రోజుల్లో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు.. స్పందించిన కలెక్టర్ సంబంధింత అధికారులకు విచారణ చేసి నివేదికన అందించాలని మత్స్యశాఖ మరియు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.. ఈ కార్యక్రమంలో మరిధు రామకృష్ణ,పర్చగాని ఏడుకొండలు పర్చగాని సతీష్, మోచర్ల చంద్రశేఖర్, డొకుపర్తి గోపాలరావు, కాశిమాల కిరణ్, కాశీమాల అశోక్ పాల్గొన్నారు..

## క్రీస్తు యేసు ప్రార్థనా మందిరం వారి ఆధ్వర్యంలో.. వి బి ఎస్.

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** తల్లాడ నారాయణపురం లో ఏసుక్రీస్తు ప్రార్థన మందిరం వారు చిన్న పిల్లలకు వి బి ఎస్ ను ప్రారంభించారు.. వేసవి సెలవుల సందర్భంగా చిన్నపిల్లల కోసం వెకేషన్ బైబిల్ స్కూల్ (ఎదీూ) తరగతులు మూడు రోజులు పాటు.నిర్వహించబడతాయి.అని నిర్వాహకులు తెలిపారు. తల్లాడ కేంద్రంలోని పరిసర ప్రాంతాల వారికీ చిన్నపిల్లలందరికీ చక్కటి నాటికలు, పాటలు, కథల ద్వారా ఆధ్యాత్మిక జీవితం గడపడానికి అవసరమైన ప్రేమ, నీతిని, తల్లిదండ్రులు పట్ల, గౌరవం సమాజం పట్ల మంచి మాటలు బోధిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంఘ కాపరి పాస్టర్ యేసుదాసు, బ్రదర్ సాల్మన్, సంఘ పెద్దలు, సంఘస్తులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.




## కల్లాలల్లో ఆరబోసుకున్న మొక్కజొన్న రైతులు కు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించిన అధికారులు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**బస్వాపురం గ్రామ పంచాయతీ లోని కల్లాలలో అరబోసుకున్న మొక్క జొన్న రైతులు కు గుర్తు తెలియని వ్యక్తులు పొలాలలో.. పెట్టే మంటల నుండి మరియు.. అకాల వర్షానికి తడవకుండా అప్రమత్తం గా ఉండి పంట ను రక్షించు కోవడం లో తీసుకోవలసిన జాగ్రత్తలు గురుంచి అవగాహనా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ సర్పంచ్ ఆవుల నరసింహ రావు , పంచాయతీ కార్యదర్శి యస్ రామకృష్ణ మరియు-ాజుూ అయేషా గ్రామ రైతులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## పంటచేలుకు నిప్పుపెట్టవద్దని ఫిక్స్ ఏర్పాటు చేసిన రాఘవపురం

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**రాఘవపురం గ్రామపంచాయతీలో గ్రామంలో రైతులు ఎవరు కూడా పంటచేలకు నిప్పు పెట్టవద్దని గ్రామంలో ఫ్లెక్సీ ఏర్పాటు చేసి గ్రామంలో ప్రచారం చేసిన గ్రామ సర్పంచ్ కోటమ్మ మరియు ఉప సర్పంచ్ మహేష్.




## ఆత్మీయతకు నిలయం.. నూతన గృహ ప్రవేశం!



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** సీతంపేట గ్రామంలో మాకు సన్నిహితులు, ఆత్మీయులు అయిన శ్రీ కంచర్ల వీరబాబు – వీరలక్ష్మి దంపతులు మరియు వారి కుమారుడు, కోడలు కంచర్ల సైదులు – సునీత దంపతుల నూతన గృహప్రవేశ మహోత్సవంలో పాల్గొనడం చాలా సంతోషాన్ని ఇచ్చింది.

వీరి కుటుంబంతో మాకు ఉన్న అనుబంధం కేవలం పరిచయం మాత్రమే కాదు, అది ఒక బలమైన ఆత్మీయ బంధం.

కష్టపడే తత్వం, ఎదుటివారికి గౌరవం ఇచ్చే గుణం వీరి సొంతం. వీరబాబు నిరాడంబరత, సైదులు కార్యదక్షత ఎంతో అభినందనీయం.

?ఎన్నో కలలతో, కష్టార్జితంతో నిర్మించుకున్న ఈ 'సుందర మందిరం' లో ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఈ కుటుంబం కలకాలం వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము.

ఈ కొత్త ఇల్లు వారికి మరిన్ని విజయాలను, సుఖసంతోషాలను అందించాలని ఆకాంక్షిస్తూ..

?మరోసారి కంచర్ల కుటుంబ సభ్యులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు!

ఈ కార్యక్రమం లో నాయకులు, పెద్దలు పోలూరి ప్రభాకర్, నాగయ్య నారపోగు మరియు బూర నరేష్,యరగని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కౌమార బాలికల సాధికారతకు 'కిషోర్ వికాసం

### ఆరోగ్యం, విద్య, ఆత్మరక్షణపై ప్రత్యేక అవగాహన

### మడుతూరు అంగన్వాడీ కేంద్రంలో ముగింపు కార్యక్రమం

**అచ్యుతాపురం, సికె న్యూస్ ప్రతినిధి** మడుతూరు అంగన్వాడీ కేంద్రంలో మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'కిషోర్ వికాసం--2026' కార్యక్రమం శుక్రవారం ఘనంగా ముగిసింది. కౌమార బాలికల్లో ఆరోగ్య చైతన్యం, పోషకాహారం, వ్యక్తిత్వ వికాసం, ఆత్మరక్షణ, విద్యాపట్ల ఆసక్తి పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

కార్యక్రమంలో భాగంగా బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రత, రక్తహీనత నివారణ, సమతుల ఆహారం, బాల్య వివాహాల నివారణ, మొబైల్ ఫోన్ల వినియోగంలో జాగ్రత్తలు, సైబర్ భద్రత, మానసిక ఆరోగ్యం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే యోగా, క్రీడలు, వ్యాసరచన, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను అభినందించారు.ఈ సందర్భంగా పీడీ సూర్యలక్ష్మి మాట్లాడుతూ కౌమార దశలో ఉన్న బాలికలు ఆరోగ్యం, చదువు, వ్యక్తిత్వ వికాసంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. 'కిషోర్ వికాసం--2026' వంటి కార్యక్రమాలు బాలికల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకునేలా ప్రోత్సహిస్తాయని తెలిపారు. ప్రతి బాలిక పోషకాహారం తీసుకుంటూ ఆరోగ్యంగా ఉండాలని, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు.

## ప్రతి చివరి ధాన్యపు గింజ వరకు కొనుగోలు చేస్తాం



**సీకే న్యూస్ ప్రతినిధి వనపర్తి జిల్లా:**వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం వీరాయపల్లి గ్రామంలో ఎఫ్‌పీఓ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శుక్రవారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, ఎలాంటి ఆందోళన అవసరం లేదన్నారు. కొనుగోలు కేంద్రాల్లో లారీలు, గన్ని బస్తాల సమస్యలు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.

రైతులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు అప్రమత్తంగా పనిచేయాలని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## రైతాంగం యూరియా కొనుగోలు తాగించాలి,

- పచ్చి రొట్టెలు పంటను వినియోగించుకో



**మే 08 (సీ కే న్యూస్) చేగుంట :**శుక్రవారం నాడు చేగుంట మండలంలో కసాన్ పల్లి, ఇబ్రహీంపూర్, వడియారం మరియు వల్లభాపూర్ గ్రామాలలో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" అనే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్త డా. కె. సుజాత మాట్లాడుతూ రైతులు వర్షా కాలం లో వరి పంట సాగు చేసే ముందు పచ్చి రొట్ట పంటలను మోకాలి ఎత్తు వరకు పెంచి కలియ దున్నితే 20-30 శాతం వరకు యూరియా వాడకం తగ్గించవచ్చు అని తెలియచేసారు. అంతే కాకుండా పచ్చి ఆకు ఎరువులు, జీవన ఎరువులు మరియు సేంద్రియ ఎరువులు వాడటం వలన కలిగే ప్రయోజనాలు రైతులకు వివరించారు. పంటలలో రసాయనాలు తప్పనిసరి పరిస్థితి లో మాత్రమే వాడాలి అని, పక్షి స్థావరాలను, లింగ ఆకర్షణ బుట్టలను వాడి పురుగులను నియంత్రించాలని సూచించారు. లెగ్యూమ్ జాతికి చెందిన అపరాలు మరియు నూనె గింజల పంటలతో పంట పంట మార్పిడి పాటించడం, సాగు నీటినిఆదా చేయడం, సేంద్రియ పద్ధతులను పాటించడం పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్ మాట్లాడుతూ వానకాలంలో వ్యవసాయ యూనివర్సిటీ సూచించినటువంటి వారి రకాల గురించి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు డా.కె.సురేష్, పి.లక్ష్మణరావు, ఎస్.కె నీమ పర్వీన్, డా.విజయ్ కుమార్, కాసన్ పల్లి సర్పంచ్ బిక్య నాయక్, ఇబ్రహీంపూర్ సర్పంచ్ కొమ్మల జ్యోతి రామ్ రెడ్డి, వల్లభాపూర్ సర్పంచ్ జగన్మోహన్ రెడ్డి, కాసన్ పల్లి ఉప సర్పంచ్ నీలం రెడ్డి, ఇబ్రహీంపూర్ ఉప సర్పంచ్ చౌదరి శ్రీనివాస్,వ్యవసాయ విస్తరణ అధికారులు గౌతమి, భువనేశ్వరి, హరిత , మాధవి మరియు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శిలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, రైతులు పాల్గొన్నారు.

## బట్టి విక్రమార్క మాట ఇస్తే మంజూరు చేస్తారు: సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండలం నేరడ నుంచి పొద్దుటూరు వరకు వెళ్లే రోడ్డు జంగిల్ పనులు వాటిని పరిశీలించిన సిపిఐ పార్టీ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క కృషితోటి ఏళ్ల తరబడి పెండింగ్లోని ఈ రోడ్డును మంజూరు చేయించినారు ఈ రెండు గ్రామాల ప్రజలు ఎప్పటికీ రుణపడి ఉంటారని తెలుపుతూ గత పాలకులు అనేకసార్లు పాలాభిషేకాలు చేశారు తప్ప రోడ్డు పనులు మొదలు కాలేదు ఈ రెండు గ్రామాల నాయకులు ఒక్కసారి బట్టి విక్రమార్క దృష్టికి తీసుకుపోవడంతో దీన్ని మంజూరు చేపిస్తానని మాట ఇచ్చారు ఇచ్చిన ప్రకారం మంజూరు చేయించి రోడ్డు పనులు జరుగుతున్నాయి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కను ఈ రెండు గ్రామాల ప్రజల తరపున వారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంకెన నాగేశ్వరరావు రోడ్డు పనుల సూపర్వైజర్ నాగేంద్రబాబు తదితరులు ఉన్నారు

# జనగణన పకడ్బందీగా చేపట్టాలి

- ముస్సిపల్ కమిషనర్ వక్కల శ్యాంసుందర్



**మహబూబాబాద్ జిల్లా సికె న్యూస్ ప్రతినిధి** జనగణన పకడ్బందీగా చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ వక్కల శ్యాంసుందర్ తెలిపారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు
డివిజన్ కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో జనగణన చేపట్టే సిబ్బందికి శుక్రవారం కమిషనర్ సెన్సస్--2027 మెటీరియల్ పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ....
డిజిటల్ విధానంలో జరిగే మొదటి జనగణన ఇదేనని తెలిపారు. మొదటి దశలో మే 11వ తేదీ నుంచి జూన్ 9వ తేదీ వరకు ఇళ్ల గణన నిర్వహిస్తారని, రెండో దశ 2027 ఫిబ్రవరిలో వ్యక్తుల వారిగా సమాచారం సేకరిస్తారని తెలిపారు. ప్రభుత్వ పథకాలను రూపకల్పనకు, వివిధ సంక్షే మ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు జనగణన చాలా ఉపయోగ పడుతుందని తెలిపారు. ఆరోగ్య, అక్షరాస్యత, జనాభా, లింగ నిష్పత్తి, వలసలు, ఉపాధి నివాస స్థితి తదితర అంశాల వివరాలు జనగణనతో ప్రభుత్వం వద్ద ఉంటాయని వెల్లడించారు. శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని బాధ్యతల నిర్వహణలో ఎంతో కీలకమని స్పష్టం చేశారు. వివరాలు పక్కాగా సేకరించి నమోదు చేయించాలని ఆదేశించారు.
ఈనెల 10వ తేదీ లోపు
ష్ట్రజూం://ంవ.ఎవఅంబఎ.గ్రశీజ.ఱఅ వెబ్ సైట్ లో స్వీయ గణన పూర్తి చేసుకోవాలని సూచించారు. స్వీయ గణన అనంతరం ఐడి నెంబర్ ను ఎన్యూమరేటర్ కు చూపించాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్ కే దర్గా హుస్సేన్, ప్రవీణ్ రెడ్డి, పవన్ కళ్యాణ్, ప్రసన్న కుమార్, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల డిగ్రీ కళాశాలలో ప్రవేశాలు ప్రారంభం

- ప్రిన్సిపాల్ డా. ఎం. సురేందర్

**మహబూబాబాద్ జిల్లా సికె న్యూస్ ప్రతినిధి**మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల (పురుషుల) డిగ్రీ కళాశాలలు పాలకుర్తి ౘ భూపాలపల్లి లో 2026--2027 విద్యా సంవత్సరానికి డిగ్రీ ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డా. ఎం. సురేందర్ తెలిపారు.
2025--2026 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన అర్హులైన విద్యార్థులు (పురుషులు మాత్రమే) దీ.ూా, దీదీూా, దీ.జశీవ (జూా), దీ.ూఎ కోర్సుల్లో ప్రవేశం పొందవచ్చు. డిగ్రీ ప్రవేశానికి ఎలాంటి ప్రవేశ పరీక్ష లేదు. అనుభవజ్ఞులైన అధ్యాపకులు, నాణ్యమైన ఉచిత విద్య, ఉచిత వసతి, ఆధునిక ల్యాబ్స్, కంప్యూటర్ సౌకర్యాలు కళాశాల ప్రత్యేకతలు. అర్హులైన విద్యార్థులు నేరుగా కళాశాలను సంప్రదించి లేదా మీ సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు.
కళాశాల చిరునామా:
నాంచారిమడూర్ గ్రామం, తొర్రూర్ మండలం, మహబూబాబాద్ జిల్లా -- 506317
వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు:
9666920194, 8328027753, 9676660527, 7989476954, 9908327221, 8331936858..

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ఫైనాన్స్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్



**వరంగల్ సిటీ బ్యూరో సికె న్యూస్ ప్రతినిధి**వరంగల్ మహా నగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన భద్రకాళి దేవస్థానమునకు ఈరోజు తెలంగాణ రాష్ట్ర ప్రజావాణి నోడల్ అధికారి ౘ ఫైనాన్స్ కార్పొరేషన్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ దర్శించుకున్నారు
వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానమును ఈ రోజు సాయంకాలం తెలంగాణ రాష్ట్ర ప్రజావాణి నోడల్ అధికారి ౘ ఫైనాన్స్ కార్పోరేషన్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి పి. కాత్యాయని, ఐ.ఏ.ఎస్, సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన శ్రీమతి కాత్యాయని వీరిని ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభం, మంగళవాద్యాలతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం ఆలయ మహామండపంలో ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు ఆధ్వర్యవమున అర్చకులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ పర్యవేక్షకులు శ్రీ విజయ్ కుమార్ తదితరులున్నారు.

# శతాధిక అవ్వ ఆవేదన.. 'అభయ'మిచ్చిన పొంగులేటి!

- 72 గంటల్లోనే కదిలిన రెవెన్యూ యంత్రాంగం..
- గోళ్లపాడులో అధికారుల సర్వే



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం రూరల్ :** గడిచిన మంగళవారం మంగళగూడెం వేదికగా జరిగిన 'ప్రజా దర్బార్'లో ఓ పండు ముసలి అవ్వ కంటతడి చూసి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మనసు ద్రవించింది. "నీకు నేనున్నా బామ్మా.. ఇది నీ బిడ్డ ప్రభుత్వం" అంటూ ఆయన ఇచ్చిన భరోసా కేవలం మాటలకే పరిమితం కాలేదు.. బుల్లెట్ వేగంతో చేతల్లోకి మారింది. ఆ అభయం ఇచ్చిన 72 గంటలు గడవకముందే శుక్రవారం గోళ్లపాడులో రెవెన్యూ అధికారులు వాలిపోయారు.
మంత్రి చొరవ.. బామ్మకు కొండంత అండ..!
గోళ్లపాడుకు చెందిన శతాధిక వృద్ధురాలు వెలుతురు భద్రమ్మ దశాబ్దాలుగా తన భూమి సమస్య పరిష్కారం కాక ఆఫీసుల చుట్టూ తిరుగుతోంది. మంగళవారం జరిగిన ప్రజా దర్బార్‌లో ఆమె తన గోడును మంత్రికి వినిపించుకుంది. భద్రమ్మ దీనస్థితిని గమనించిన మంత్రి పొంగులేటి అక్కడికక్కడే అధికారులను ఆదేశించి.. "ఈ వయసులో ఆ బామ్మను ఇబ్బంది పెట్టవద్దు, వెంటనే క్షేత్రస్థాయికి వెళ్లి పరిష్కారం చూపండి" అని గట్టిగా చెప్పారు. వృద్ధురాలి విన్నపానికి మంత్రి ప్రాధాన్యతనివ్వడం అక్కడి వారందరినీ ఆకట్టుకుంది.
మూడు రోజుల్లోనే క్షేత్రస్థాయికి అధికారులు...
మంత్రి ఆదేశించిన 72 గంటల్లోనే రెవెన్యూ అధికారులు రంగంలోకి దిగారు. శుక్రవారం ఉదయం రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ క్రాంతి కుమార్, సర్వేయర్ సతీష్ రెడ్డి బృందం గోళ్లపాడులోని భద్రమ్మ భూమి వద్దకు చేరుకుని, వివాదంలో ఉన్న భూమిని క్షుణ్ణంగా పరిశీలించారు. రికార్డుల ప్రకారం ఉండాల్సిన సరిహద్దులను సరిపోల్చారు. ఏళ్ల తరబడి ఎందుకు పెండింగ్‌లో ఉందనే కోణంలో పూర్తి వివరాలు సేకరించారు.
మంత్రి మాట.. ప్రజల్లో కోటి ఆశలు..!
మంత్రి హామీ ఇస్తే అధికారులు ఎంత వేగంగా స్పందిస్తారో ఈ ఘటనతో స్పష్టమైంది. బామ్మ సమస్యను పరిష్కరించే దిశగా అధికారులు అడుగులు వేయడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఓ పక్క 104 ఏళ్ల వయసులో భద్రమ్మ చూపుతున్న పట్టుదల, మరోపక్క సామాన్యుల కోసం మంత్రి చూపుతున్న చొరవ జిల్లాలో హాట్ టాపిక్‌గా మారాయి. ప్రస్తుతం విచారణ ప్రక్రియ వేగవంతం కావడంతో, త్వరలోనే తన భూమికి శాశ్వత పరిష్కారం దొరుకుతుందని భద్రమ్మ ఆశాభావం వ్యక్తం చేస్తుంది.

# సర్కారీ చదువుల్లో సరికొత్త విప్లవం.. 'తెలంగాణ పబ్లిక్ స్కూల్స్'తో కొత్త దిశ..

**న్యూస్ ఇండియా సికె న్యూస్ ప్రతినిధి** రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఆరుట్ల గ్రామం ప్రభుత్వ విద్యకు ఆదర్శంగా నిలుస్తోంది. పైలట్ ప్రాజెక్టు కింద ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను శుక్రవారం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల బృందం సందర్శించింది. స్థానిక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, తెలంగాణ విద్యా కమిషన్ చైర్‌పర్సన్ ఆకునూరి మురళి నేతృత్వంలో జరిగిన ఈ పర్యటనలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, అద్దంకి దయాకర్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, పలువురు ప్రజాప్రతినిధులు హాజరై పాఠశాలలోని తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్స్, క్రీడా మైదానాన్ని పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా సామాన్యులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఆరుట్ల పాఠశాలలో సుమారు 1,500 మంది విద్యార్థులకు సకల సౌకర్యాలతో నాణ్యమైన విద్య అందుతోందని, ఇది రాష్ట్రానికే రోల్ మోడల్‌గా నిలుస్తోందని పేర్కొన్నారు. ఈ మోడల్‌ను ఆదర్శంగా తీసుకుని రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ఇటువంటి అత్యాధునిక పాఠశాలలను నిర్మించనున్నట్లు వెల్లడించారు. వచ్చే విద్యా సంవత్సరం జూన్ నుంచి విద్యార్థులకు నాణ్యమైన బ్రేక్‌ఫాస్ట్, మధ్యాహ్న భోజనంతో పాటు మరింత మెరుగైన బోధన అందిస్తామని చెప్పారు. సుదూర గ్రామాల నుంచి వచ్చే విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, తెలంగాణ విద్యా రంగం దేశానికే దిక్సూచిగా మారబోతోందని నేతలు ధీమా వ్యక్తం చేశారు. అత్యాధునిక వసతులతో ప్రభుత్వ విద్యకు కొత్త ప్రమాణాలు సృష్టిస్తున్న ఆరుట్ల పాఠశాల యాజమాన్యాన్ని, స్థానిక ఎమ్మెల్యేను ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, భూపతిగల్ల మహిపాల్, స్థానిక సర్పంచ్ మానుపాటి శోభాకుమార్, హెచ్‌ఎం గిరిధర్ గౌడ్, మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరే హనుమంత్ రెడ్డి, పాండు రంగారెడ్డి, నాయకులు సాతిరి ఎల్లేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుడిమల్ల చంద్రయ్య, మాసయ్య గౌడ్, మార సురేష్, కావలి శ్రీనివాస్, బైరీక రమాకాంత్ రెడ్డి, చీమల జంగయ్య, అనంగల్ల యాదయ్య, ఎండి సలాం, ఎడమ నరేందర్ రెడ్డి, వెదిరే సికిందర్ రెడ్డి, నూకం బాలరాజు, చిందం శ్రీశైలం, మానిపాటి వెంకటేష్, వస్పరి కుమార్, చెనమోని శంకర్, దాసరమోని రమేష్, బుట్టి కృష్ణ, సుంకరి ప్రవీణ్, వెదిరే రమణారెడ్డి, బుడిగల పరమేష్, దాసరమోని అశోక్, రావుల నాగరాజు, రావుల రాఘవ, ఆర్ల శ్రీకాంత్, చీమర్ల గణేష్, ఎండి అష్రఫ్, పాండాల శ్రీనివాస్, గొరిగే కృష్ణ, చిందం ఐలయ్య, చెరుకు నర్సింహా, మార లక్ష్మణ్, కావలి బుగ్గరాములు, రావుల భాషయ్య, కంబాలపల్లి బుగ్గరాములు, ఆర్ల వంశీ, అనంగల్ల జగన్నాథం, కొండిగారి శ్రవణ్, అన్నిశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రైతుల వద్ద ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి



- పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల
- గుడిపాడు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కొత్వాల
- కొత్వాలను సన్మానించిన రైతులు

**భద్రాద్రి కొత్తగూడెం సికె న్యూస్ ప్రతినిధి:**రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోళ్లను అధికారులు వేగవంతం చేయాలనీ పాల్వంచ సొసైటీ అధ్యక్షులు, రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఈ మేరకు ఆయన సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడారు. పాల్వంచ పట్టణ పరిధి గుడిపాడులోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కొత్వాల శుక్రవారం సందర్శించి, రైతులు కేంద్రానికి తీసుకువచ్చిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్వాల సివిల్ సప్లిస్ అధికారులతో ఫోన్లో మాట్లాడుతూ కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని తూకం వేసిన తర్వాత కూడా మిల్లులకు రవాణా వెంటనే జరగడంలేదన్నారు. మిల్లులు తక్కువగా ఉండటం వలన దిగుమతి ఆలస్యం అవుతున్నదని, మిల్లులను పెంచి, ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

కొత్వాలను సన్మానించిన రైతులు
ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చిన కొత్వాల ను కేంద్రం వద్ద రైతు సంఘం నాయకులు కాల్వ ప్రకాశరావు ఆధ్వర్యంలో రైతులు శాలువాతో సన్మానించారు. సొసైటీ చైర్మన్ గా తిరిగి భాధ్యతలు తీసుకున్న కొత్వాలను, పాలకవర్గం సభ్యులను రైతులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, డైరెక్టర్లు కనగాల నారాయణరావు, జరబన సీతారాంబాబు, భూక్యా కిషన్, సీఈఓ జి లక్ష్మీనారాయణ, స్టాఫ్ అసిస్టెంట్ మురళి, రైతులు కాల్వ ప్రకాశరావు, లోగాని రామారావు, లోగాని సురేష్, శెట్టిపల్లి ముత్తయ్య, యాదయ్య, నక్కా దుర్గారావు, ప్రసాద్, వెంగళరావు తదితరులు పాల్గొన్నారు.

# గంగోత్రి నుంచి గంగాసాగర్ వరకు ఉన్నది బీజేపీ ప్రభుత్వాలే

బంగాల్‌లో ప్రధాని మోదీ నేతృత్వంలో అసాధారణ విజయం సాధించామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. గంగోత్రి నుంచి గంగాసాగర్ వరకు బీజేపీ ప్రభుత్వాలు ఏర్పాటయ్యాయని చెప్పారు. బంగారు బంగాల్ కోసం శ్రమిస్తామని షా హామీ ఇచ్చారు. కమ్యూనిస్టుల హింసా వారసత్వాన్ని టీఎంసీ కొనసాగించిందన్నారు. అయితే, టీఎంసీ హింసా రాజకీయాలకు బంగాల్? ప్రజలు చరమగీతం పాడారని ఆయన తెలిపారు. కోల్‌కతాలో జరిగిన బీజేపీ శాసనసభాపక్ష సమావేశంలో షా ఈ మేరకు వ్యాఖ్యానించారు. బీజేపీ అధికారంలో రావడానికి ఎంతో మంది కార్యకర్తలు తమ ప్రాణాలను త్యాగం చేశారన్న అమిత్ షా, వారి బలిదానాల వల్లే ఈ రోజు ఈ చారిత్రాత్మక విజయం సాధ్యమైందని గుర్తుచేశారు. హింస, బెదిరింపుల ఘటనలు ఎన్నో జరిగినా, బంగాల్ ఎన్నికల్లో ప్రజలు బీజేపీపై విశ్వాసం ఉంచారని కొనియాడారు. అయితే, బంగాల్ ఎన్నికల్లో విజయం చాలా ముఖ్యమైనదని, ఈ భారీ మెజారిటీతో తమ బాధ్యత మరింత పెరిగిందని ఆయన పేర్కొన్నారు. “ముందుగా నేను బంగాల్ ప్రజలకు నా కృతజ్ఞతలు తెలియజేయాలనుకుంటున్నాను. కమ్యూనిస్ట్ యుగం నుంచి ఇక్కడ నెలకొన్న వాతావరణం మమత పాలనలో మరింత భయానకంగా మారింది. అటువంటి పరిస్థితుల్లో ఓటు వేయడం దాదాపు అసాధ్యంగా మారింది. వందలాది హింసాత్మక, క్రూరమైన ఘటనలు జరిగినప్పటికీ, బంగాల్ ప్రజలు బీజేపీ, మోదీపై నమ్మకం ఉంచి మాకు భారీ



విజయాన్ని అందించారు. అందుకు నేను కృతజ్ఞుడను.”

**ఇక చొరబాటు, పశువుల అక్రమ రవాణా అసాధ్యం'**

త్రిపురలో తమ ప్రభుత్వమే ఉందని, అసోం, బంగాల్‌లో కూడా బీజేపీ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత చొరబాటు, పశువుల అక్రమ రవాణా పూర్తిగా అసాధ్యమవుతుందని షా స్పష్టం చేశారు. బంగాల్‌లో బీజేపీ సాధించిన ఘనవిజయం కేవలం పార్టీ విస్తరణకోసం మాత్రమే కాదని, దేశ భద్రతకు సంబంధించిన కీలకమైన తీర్పు అని షా పేర్కొన్నారు. మరోవైపు, తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా అమిత్ షా తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. మమతా బెనర్జీ 15 ఏళ్ల పాలనలో రాజకీయాలు నేరపూరితంగా మారిపోయాయని ఆరోపించారు. కానీ, బీజేపీ పాలనలో పరిపాలన రాజకీయమయం కాదని, అలాగే రాజకీయాలు నేరమయం కావని స్పష్టం చేశారు.

ఇక, రాష్ట్రంలో జరిగిన ఎన్నికల గురించి కూడా షా ప్రస్తావించారు. టీఎంసీ దాని మిత్రపక్షాలన్నీ ఎన్నికల సంఘం (ఈసీ)పై ప్రశ్నలు లేవనెత్తాయని విమర్శలు గుప్పించారు. అయితే, బంగాల్?లో జరిగిన రెండు దశల అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాంటి హింస జరగలేదని, ప్రశాంతంగా పోలింగ్ జరిగిందని ఆయన వెల్లడించారు. అంతేకాదు, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఈ సారే అధిక పోలింగ్? నమోదైందని గుర్తు చేశారు. బూత్ క్యాప్చరింగ్?పై టీఎంసీ ఒక్క ఫిర్యాదు కూడా చేయలేదని చెప్పారు. తొమ్మిది జిల్లాలో అధికార పార్టీకి సరియైన ఓట్లు రాకపోవడం పూర్తిగా ఆ దేవుడి, ప్రజల ఆశీర్వాదమేనని షా పేర్కొన్నారు.

**ప్రతిపాదనలన్నింటిలోనూ సువేందు అధికారి పేరే**

ఇదిలా ఉండగా, శాసనసభాపక్ష నేత ఎన్నిక ప్రక్రియ పూర్తిగా ఏకగ్రీవంగా జరిగిందని అమిత్ షా పేర్కొన్నారు. మొత్తం ఎనిమిది ప్రతిపాదనలు వచ్చాయని, వాటన్నింటిలోనూ సువేందు అధికారి పేరే ఉందన్నారు. మరొకరి పేరును ప్రతిపాదించేందుకు తగిన సమయం ఇచ్చినా ఎవరూ ముందుకు రాలేదని చెప్పారు. దీంతో సువేందు అధికారిని బంగాల్ ముఖ్యమంత్రిగా ప్రకటిస్తున్నట్లు వెల్లడించారు. కాగా, సువేందు అధికారి ఎంపికతో బంగాల్‌లో తొలి బీజేపీ ప్రభుత్వం ఏర్పాటుకు మార్గం సుగమమైంది. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘనవిజయం సాధించడంతో తృణమూల్ కాంగ్రెస్ 15 ఏళ్ల పాలనకు ముగింపు పలికినట్లైంది. ఈ విజయాన్ని అమిత్ షా చారిత్రాత్మకంగా అభివర్ణించారు.

# బంగాల్ సీఎంగా సువేందు అధికారి

తృణమూల్ కాంగ్రెస్ కోటను బద్దలు కొట్టి బెంగాల్‌లో తొలి భాజపా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు రంగం సిద్ధమైంది. తన రాజకీయ గురువు మమతా బెనర్జీపైనే ఘనవిజయం సాధించిన సువేందు అధికారిని బీజేపీ అధిష్ఠానం ఖారారు చేసింది. ఈ మేరకు ఆ పార్టీ ఎమ్మెల్యేలు సువేందును శాసన సభాపక్షనేతగా ఎన్నుకున్నారు. కేంద్ర హోంశాఖ మంత్రి, బీజేపీ అగ్రనేత అమిత్ షా కొత్తగా ఎన్నికైన బీజేపీ ఎమ్మెల్యేలతో భేటీ అయి సువేందు అధికారిని పేరు ఫైనల్ చేశారు. బీజేపీ కొత్త ప్రభుత్వంలో ఇద్దరు ఉప ముఖ్యమంత్రులు ఉండబోతున్నట్లు తెలుస్తోంది. మహిళా నేత అగ్నిమిత్ర పాల్‌కు ఒక ఉప ముఖ్యమంత్రి పదవి దక్కనున్నట్లు సమాచారం. డిప్యూటీ సీఎంగా ఆమె ఎంపికైతే బంగాల్ తొలి మహిళా ఉప ముఖ్యమంత్రిగా రికార్డు సృష్టిస్తారు. రెండో ఉప ముఖ్యమంత్రి పదవిని ఉత్తర బంగాల్‌కు కేటాయించే అవకాశం ఉంది. సిలిగురి ఎమ్మెల్యే శంకర్ ఘోష్ పేరును ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. అమిత్ షా ఇప్పటికే అగ్నిమిత్ర పాల్, శంకర్ ఘోష్‌లతో విడివిడిగా సమావేశమై చర్చలు జరిపారు. జ్యోతిబసు ప్రభుత్వంలో బుద్ధదేవ్ భట్టాచార్య తర్వాత మళ్లీ ఇన్నాళ్లకు బెంగాల్‌లో ఉప ముఖ్యమంత్రుల వ్యవస్థ రాబోతోంది.

**బ్రిగేడ్ పరేడ్ మైదానంలో ప్రమాణ స్వీకారం**

శనివారం కోల్‌కతాలోని చారిత్రాత్మక బ్రిగేడ్ పరేడ్ మైదానంలో సువేందు అధికారి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు హాజరుకానున్నారు. ఈ మేరకు ప్రమాణస్వీకారానికి యంత్రాంగం అంతా సిద్ధం చేసినట్లు తెలుస్తోంది.

**అప్పుడు టీఎంసీ వీడి- ఇప్పుడు అదే పార్టీని ఓడించి**

పశ్చిమ బంగాల్‌లో 15 ఏళ్ల మమతా బెనర్జీ ప్రభుత్వాన్ని కూల్చడంలో సువేందు అధికారి కీలక పాత్ర పోషించారు. మమతా బెనర్జీకి అత్యంత సన్నిహితుల్లో ఒకరిగా ఎదిగిన సువేందు ఆరేళ్ల కిందట అనూహ్యంగా తృణమూల్‌ను వీడారు. ఇప్పుడు తన మాజీ గురువు మమతా బెనర్జీ స్థానంలో ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించనున్నారు. బెంగాల్‌లో గత అసెంబ్లీ ఎన్నికల్లో నందిగ్రామ్‌లో మమతా బెనర్జీని ఓడించిన



సువేందు అధికారి ఈ సారి అంతకంటే ఎక్కువ మెజార్టీతో భవానీపూర్‌లోనూ ఓడించారు. బెంగాల్‌లో బీజేపీకి 207 సీట్లు రావడంలోకీలక పాత్ర పోషించారు.

**రాజకీయం వెన్నెతో పెట్టిన విద్య**

సువేందు అధికారి 1970 డిసెంబర్ 15న బెంగాల్‌లోని తూర్పు మేదినీపూర్ జిల్లా కాంతిలో జన్మించారు. రాజకీయాలు సువేందుకు వెన్నతో పెట్టిన విద్య. ఆయన కుటుంబానికి రాజకీయ నేపథ్యం ఉండడంతో చిన్నప్పటి నుంచీ వాటిని బాగా వంటబట్టించుకున్నారు. సువేందు అధికారి తండ్రి శిశిర్ అధికారి మన్మోహన్‌సింగ్ హయాంలో కేంద్ర మంత్రిగా పనిచేశారు. సువేందు సోదరులు కూడా రాజకీయాల్లో చురుకుగా ఉన్నారు.

**కాంగ్రెస్ నుంచి ప్రస్థానం**

సువేందు అధికారి తన రాజకీయ ప్రస్థానాన్ని కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం ద్వారా ప్రారంభించారు. 1995లో కాంగ్రెస్ తరఫున కాంథీ మున్సిపాలిటీ కౌన్సిలర్‌గా ఎన్నికయ్యారు. ఆ తర్వాత 1998లో మమతా బెనర్జీ స్థాపించిన టీఎంసీలో చేరారు. 2006లో తొలిసారి కాంథీ దక్షిణ్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. అంతకుముందు 2004లో తమలుక్ నియోజకవర్గం నుంచి ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. అయితే 2009, 2014 లోక్‌సభ ఎన్నికల్లో అదే తమలుక్ స్థానం నుంచే ఎంపీగా గెలుపొందారు.

**మలుపుతిప్పిన నందిగ్రామ్ ఉద్యమం**

సువేందు అధికారి రాజకీయ జీవితంలో నందిగ్రామ్ ఉద్యమం కీలక పాత్ర పోషించింది. 2007లో నందిగ్రామ్‌లో వేలాది ఎకరాల్లో సెజ్ ఏర్పాటుకు వ్యతిరేకంగా జరిగిన పోరాటానికి ఆయన నాయకత్వం వహించారు. రైతుల భూములు కాపాడటానికి మమతా బెనర్జీతో కలిసి పోరాడారు. దీదీ నేతృత్వంలోబెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్‌ను బలోపేతం చేయడంలో సఫలీకృతమయ్యారు. నందిగ్రామ్‌తోపాటు సింగూర్ ఉద్యమాలు వామపక్ష ప్రభుత్వాన్ని బలహీనపరిచి 2011లో టీఎంసీ అధికారంలోకి రావడానికి సహకరించాయి. మమతా బెనర్జీ ప్రభుత్వంలో రవాణా, నీటిపారుదల, పర్యావరణ శాఖల మంత్రిగా సువేందు బాధ్యతలు నిర్వర్తించారు. మమతా బెనర్జీ ప్రధాన అనుచరుడిగా పార్టీలో రెండో శక్తిమంతమైన నేతగా ఎదిగారు.

**2020లో టీఎంసీని వీడిన సువేందు**

కాలక్రమేణా మమతా బెనర్జీతో సువేందు అధికారికి విభేదాలు ఏర్పడ్డాయి. పార్టీలో అంతర్గత రాజకీయాలు, దీదీ మేనల్లుడు అభిషేక్ బెనర్జీ పెత్తనం పెరగడం వంటి కారణాలతో సువేందు అధికారి 2020లో టీఎంసీని వీడారు. అదే ఏడాది అమిత్ షా సమక్షంలోదీజేపీలో చేరారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో నందిగ్రామ్‌లో తనపై పోటీకి దిగిన సీఎం మమతా బెనర్జీని ఓడించి సంచలనం సృష్టించారు. ఆ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 77 సీట్లకే పరిమితమైనా.. సువేందు అధికారి విజయం కమలం పార్టీకి బలాన్నిచ్చింది. ఆ తర్వాత ఆయన బెంగాల్ అసెంబ్లీలో విపక్ష నేతగా ఎన్నికయ్యారు. ఈ ఏడాది జరిగిన బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో కూడా నందిగ్రామ్‌తో పాటు మమత బరిలో దిగిన భవానీపూర్ నుంచి కూడా సువేందు పోటీ చేశారు. రెండు చోట్లా గెలుపొందారు. తృణమూల్ బలాలు, బలహీనతలు తెలిసిన సువేందు అధికారి బీజేపీని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విజయం సాధించారు. తూర్పు మేదినీపూర్, నందిగ్రామ్‌లలో సువేందు కుటుంబానికి బలమైన పట్టు ఉంది. మమతా బెనర్జీ తరహాలోనే ఆయన తన పోరాట పంథా కొనసాగించారు. చొరబాట్లను వ్యతిరేకిస్తూ ఈ విషయంలో టీఎంసీ ప్రభుత్వ వైఖరిని అనేక సందర్భాల్లో ఎండగట్టారు. సీఎం రేసులో ఇంతకుముందు దిలీప్ ఘోష్, సమిక్ భట్టాచార్య, రూపాగంగూలీ సహా కొన్ని పేర్లు వినిపించినా సువేందు అధికారి వైపే బీజేపీ అధిష్ఠానం మొగ్గ చూపింది.

# డీఎంకే సంచలన నిర్ణయం- ఇండియా కూటమికి గుడ్‌బై

తమిళనాడులో కీలక రాజకీయ పరిణామం జరిగింది. ఇండియా కూటమికి డీఎంకే గుడ్‌బై చెప్పింది. లోక్‌సభలో తాము కూర్చునే సీట్లను మార్చాలని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను డీఎంకే ఎంపీ కనిమొళి కోరారు. డీఎంకే ఎంపీలకు ప్రత్యేక సీట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. తద్వారా తమ ఎంపీలు లోక్‌సభలో తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించడానికి వీలవుతుందని తెలిపారు. మారిన రాజకీయ పరిస్థితుల దృష్ట్యా కాంగ్రెస్‌తో డీఎంకే పార్టీ పొత్తు ముగిసిపోయిందని వెల్లడించారు. ఈ నేపథ్యంలో డీఎంకే ఎంపీలు ఇకపై కాంగ్రెస్ ఎంపీల పక్కనే కూర్చోవడం సముచితం కాదని అభిప్రాయపడ్డారు. తన అభ్యర్థనను స్పీకర్ కార్యాలయం తగిన విధంగా పరిశీలిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు కనిమొళి లేఖ రాశారు. కాగా, విజయ్ టీవీకే పార్టీ ప్రభుత్వ ఏర్పాటుకు కాంగ్రెస్ మద్దతు తెలపింది. దీంతో హస్తం పార్టీ, డీఎంకే సుదీర్ఘ పొత్తు బంధం ముగిసింది.

దశాబ్దాలుగా రాష్ట్రాన్ని రాజకీయంగా శాసిస్తున్న డీఎంకే, ఏఐ ఏడీఎంకేల గుత్తాధిపత్యానికి తెరదించుతూ, తన తొలి ఎన్నికల్లోనే విజయ్ నేతృత్వంలోని టీవీకే అదరగొట్టింది. అయితే ప్రభుత్వ ఏర్పాటుకు 10 సీట్ల దూరంలోనే నిలిచింది. ఈ క్రమంలో ప్రభుత్వ ఏర్పాటుకు బలం సరిపోకపోవడంతో కాంగ్రెస్ మద్దతును విజయ్ కోరారు. వెంటనే కాంగ్రెస్ అధిష్ఠానం అప్రమత్తమైంది. టీవీకే పొత్తు విషయంలో నిర్ణ యం



తీసుకునే స్వేచ్ఛను తమిళనాడు రాష్ట్ర కాంగ్రెస్ యూనిట్‌కు ఇచ్చింది. దీంతో టీవీకే- కాంగ్రెస్ మధ్య పొత్తు కుదిరింది.

**దశాబ్దాల బంధానికి కటీఫ్**

ఐదుగురు హస్తం పార్టీ ఎమ్మెల్యేలు విజయ్‌కు మద్దతు ప్రకటిస్తూ లేఖలు సమర్పించారు. కాంగ్రెస్ ఇన్నాళ్లు ఇండియా కూటమిలో భాగస్వామిగా ఉన్న డీఎంకేను కాదని విజయ్‌కు మద్దతు ప్రకటించి అందర్నీ ఆశ్చర్యపర్చింది. అంతేకాదు ఈ మద్దతు కేవలం ప్రభుత్వ ఏర్పాటుకే పరిమితం కాదని, భవిష్యత్‌లో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలు, లోక్‌సభ, రాజ్యసభ ఎన్నికల్లో కూడా ఈ పొత్తు కొనసాగుతుందని కాంగ్రెస్ స్పష్టం చేసింది.

**‘డీఎంకేకి కాంగ్రెస్ ద్రోహం చేసింది’**

ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీపై డీఎంకే మండిపడింది. తమకు హస్తం పార్టీ ద్రోహం చేసిందని విరుచుకుపడింది. తమతో బంధానికి గుడ్‌బై చెప్పిన కాంగ్రెస్ తగిన మూల్యం చెల్లించుకుంటుందని ఆగ్రహం వ్యక్తం చేసింది. డీఎంకే కూటమి వల్లే కాంగ్రెస్‌కు రాజ్యసభ ఎంపీ, అసెంబ్లీ సీట్లు వచ్చాయని ఎద్దేవా చేసింది. కాంగ్రెస్ తన పాత రాజకీయ స్వభావాన్ని మార్చుకోలేదని ఆక్షేపించింది. తాజాగా కాంగ్రెస్‌తో తమ బంధం ముగిసినట్లు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు రాసిన లేఖలో డీఎంకే ఎంపీ కనిమొళి తెలిపారు. అందుకే హస్తం పార్టీ ఎంపీల పక్క సీట్లలో తమ సభ్యులు కూర్చోరని పేర్కొన్నారు. డీఎంకే ఎంపీలకు ప్రత్యేక సీట్లను కేటాయించాలని కోరారు. మరోవైపు, అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత తమకు సంఘీభావం సందేశం పంపినందుకు సమాజ్‌వాదీ పార్టీ (ఎస్‌పీ) అధినేత అఖిలేశ్ యాదవ్‌కు డీఎంకే ఎంపీ కనిమొళి శుక్రవారం కృతజ్ఞతలు తెలిపారు.

**తమిళనాడుకు గవర్నర్ అవసరం లేదు : కనిమొళి**

అలాగే టీవీకే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి తమిళనాడు గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్ ఇబ్బందులు పెడుతున్నారని వచ్చిన ఆరోపణలపై అంతకుముందు డీఎంకే ఎంపీ కనిమొళి స్పందించారు. గవర్నర్ పదవిని తమ పార్టీ దీర్ఘకాలంగా వ్యతిరేకిస్తోందని పునరుద్ఘాటించారు. ప్రస్తుత పరిస్థితి రాజ్యాంగ ప్రక్రియలపై చాలా ప్రశ్నలను లేవనెత్తిందని అన్నారు. తమిళనాడుకు అస్సలు గవర్నర్ అవసరం లేదన్నారు. గవర్నర్ విషయంలో డీఎంకే వైఖరి ఎన్నడూ మారలేదని స్పష్టం చేశారు. ఏఐఏడీఎంకేకు డీఎంకే బయటి నుంచి మద్దతు ఇస్తోందన్న ఊహాగానాలను కూడా ఆమె తోసిపుచ్చారు.

## తమిళనాట ఉత్కంఠకు తెర

తమిళనాడు రాజకీయ అనిశ్చితి తెరపడింది. గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ స్వయంగా టీవీకే పార్టీని ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సిందిగా ఆహ్వానించారు. కాంగ్రెస్, కమ్యూనిస్టులు, వీసీకే పార్టీల మద్దతులో విజయ్ మ్యాజిక్ ఫిగర్ సాధించారు. ఆయా పార్టీల మద్దతు లేఖలను గవర్నర్‌కు అందించారు. దీనితో గవర్నర్ విజయ్‌ను ప్రభుత్వ ఏర్పాటు చేయాలని విజయ్‌ను ఆహ్వానించారు. దీనితో ఏమాత్రం ఆలస్యం చేయకుండా శనివారం ఉదయం 11 గంటలకు ప్రమాణ స్వీకారం చేయడానికి సిద్ధమవుతున్నట్లు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి.

## మా దేశాన్ని కాపాడుకునేందుకు సైనిక చర్యకు సిద్ధం..

తమ దేశంపై దాడులకు దిగుతున్న అమెరికాకు ఇరాన్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చింది. తమ దేశాన్ని కాపాడుకునేందుకు 1000 శాతం సిద్ధంగా ఉన్నామని ప్రకటించింది. ఒకవైపు శాంతి ప్రక్రియ జరుగుతుండగా, ఇంకోవైపు అమెరికా సైనిక చర్య సరికాదని ఇరాన్ అభిప్రాయపడింది. ఈ మేరకు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ శుక్రవారం కీలక ప్రకటన చేశారు. శాంతి చర్చలు జరుగుతున్న ప్రతిసారీ అమెరికా సైనిక చర్యకు దిగుతోందని విమర్శించారు. “ద్వైపాక్షిక పరిష్కారం అందుబాటులో ఉన్నప్పటికీ అమెరికా మాత్రం ప్రతిసారీ నిర్లక్ష్యంగా సైనిక చర్యకు దిగుతోంది. ఇదేమైనా బెదిరించే వ్యూహమా..? లేదా ఇతరుల ఒత్తిడి వల్ల యుద్ధంలోకి చేరిన అమెరికా అధ్యక్షుడి పరిస్థితికి ఫలితమా..? కారణం ఏదైనా ఇరాన్ మాత్రం ఎవరికీ, ఎలాంటి ఒత్తిడికీ తలవంచదు” అని వెల్లడించారు. మరోవైపు ఇరాన్ సైనిక సామర్థ్యం, మిస్సైల్స్ నిల్వలు భారీ స్థాయిలో తగ్గిపోయాయని అమెరికా ఇంటెలిజెన్స్ విభాగం సీఐఏ ఇచ్చిన నివేదిక తప్పని అబ్బాస్ అన్నారు. ఆ ప్రచారంలో నిజం లేదని తెలిపారు. అమెరికాను ఎదుర్కొనేందుకు తమ దేశం పూర్తి సిద్ధంగా ఉందని తెలిపారు. తమ ప్రజల్ని రక్షించుకునేందుకు ఇరాన్ ఎలాంటి సైనిక చర్యకైనా1000 శాతం సిద్ధంగా ఉందని చెప్పారు. ఇరాన్‌లోకి క్షిపణి వ్యవస్థ, నిర్మాణాల్ని ధ్వంసం చేశామంటూ అమెరికా చెప్పుకొంటున్న ప్రచారంలో నిజం లేదని వివరించారు.

## శిథిలావస్థ నుంచి పునరుద్ధరణ దాకా సోమనాథ్ ప్రస్థానం

గుజరాత్‌లోని ప్రసిద్ధ సోమనాథ్ ఆలయ ప్రస్థానం శిథిలావస్థ నుంచి పునరుద్ధరణ దాకా, విధ్వంసం నుంచి సృజన దాకా సాగిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు. పదేపదే దాడులు, విధ్వంసాలు ఎదురైనా సోమనాథ్ ఆలయం పునరుద్ధరణకు, కొనసాగింపునకు ప్రతీకగా నిలుస్తూ భారతీయులకు నాగరికతాపరమైన సందేశాన్ని ఇస్తోందన్నారు. ఈ ఆలయ పరిరక్షణ, పునరుద్ధరణతో సంబంధమున్న సర్దార్ వల్లభాయ్ పటేల్, కేఎం మున్షీ, అహల్యాబాయి హోల్కర్, డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ వంటి చారిత్రక ప్రముఖులను ప్రధాని స్మరించుకున్నారు. శతాబ్దాలుగా ఆలయం కోసం త్యాగాలు చేసిన వారికి నివాళిగా, రాబోయే 1000 రోజుల పాటు సోమనాథ్‌లో ప్రత్యేక పూజలను నిర్వహిస్తామని ఆయన ప్రకటించారు.

సోమనాథ్ ఆలయాన్ని మే 11న సందర్శించనున్న సందర్భంగా ఆ ఆలయం ప్రాముఖ్యతపై ప్రధాని మోదీ శుక్రవారం ఓ సంపాదకీయాన్ని రాశారు. ఈవిషయాన్ని ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఆయన వెల్లడించారు. అన్ని రకాల సవాళ్లను ఎదుర్కొని సోమనాథ్‌ను ఎల్లప్పుడూ పరిరక్షించి, దాని పూర్వ వైభవాన్ని పునరుద్ధరించిన ప్రతి ఒక్కరికీ తన సంపాదకీయంలో నివాళులు అర్పించానని ప్రధాని తెలిపారు. భారతీయ నాగరికత గొప్పతనం విషయంలో సోమనాథ్ ఎల్లప్పుడూ ఎందుకు ముఖ్యమైందో అందులో వివరించినట్లు చెప్పారు. తన సోమనాథ్ పర్యటన వివరాలనూ సంపాదకీయంలో ప్రస్తావించినట్లు పేర్కొన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవతో పునర్నిర్మించిన సోమనాథ్ ఆలయాన్ని 1951 మే 11న భారతదేశపు మొదటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ప్రారంభించి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా తాను సోమనాథ్ సందర్శనకు వెళ్తున్నట్లు మోదీ వెల్లడించారు.

**మహనీయులను స్మరించుకోవాల్సిన సమయమిది**

“సోమనాథ్ ఆలయంపై మొదటి దాడి జరిగి 1,000 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ ఏడాది ప్రారంభంలో నిర్వహించిన సోమనాథ్ స్వాభిమాన్ పర్వానికి కూడా నేను హాజరయ్యాను. సామ్రాజ్యాలు ఉదయించి పతనమయ్యాయి. కాలాలు మారాయి. విజయాలు, పెను మార్పులతో చరిత్ర ముందుకు సాగింది. అయినా సోమనాథ్ మన స్మృతులలో నిలిచే ఉంది. నిరంకుశత్వానికి వ్యతిరేకంగా దృఢంగా నిలబడిన ఎందరో మహనీయులను స్మరించుకోవాల్సిన సమయం ఇది. లకులీశ, సోమ శర్మన్ వంటి వాళ్లు సోమనాథ్ ఆలయాన్ని (ప్రభాస) గొప్ప తత్వశాస్త్ర కేంద్రంగా తీర్చిదిద్దారు. శతాబ్దాల క్రితం వల్లభికి చెందిన చక్రవర్తి మహారాజా ధరసేన -4 అక్కడ రెండో ఆలయాన్ని నిర్మించారు. దండయాత్రల నుంచి భారతీయ నాగరికతా గౌరవాన్ని కాపాడినందుకు భీమదేవ, జయపాల, ఆనందపాల ఎప్పటికీ మనకు గుర్తుండిపోతారు” అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

**సోమనాథ్ పునర్నిర్మాణంలో సర్దార్ పటేల్ కీలక పాత్ర**

“భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత సోమనాథ్ ఆలయ పునర్నిర్మాణంలో సర్దార్ పటేల్ కీలక పాత్ర పోషించారు. ఆయన 1947లో సోమనాథ్‌ను సందర్శించినప్పుడు, ఆ ఆలయ పునర్నిర్మాణాన్ని ఒక పవిత్రమైన కార్యంగా అభివర్ణించారని మోదీ గుర్తుచేశారు. 1940వ దశకంలో భారతదేశమంతటా స్వాతంత్ర్య కాంక్ష వెల్లివిరిసి, సర్దార్ పటేల్ వంటి మహనీయుల నాయకత్వంలో నూతన గణతంత్రానికి పునాదులు పడ్డాయి. ఆ సమయంలోనూ సర్దార్ పటేల్‌ను ఒక విషయం తీవ్రంగా కలవరపెట్టింది. అదే సోమనాథ్ దుస్థితి. 1947 నవంబర్ 13న సర్దార్ పటేల్ చేతుల్లో సముద్రపు నీటితో ఆ ఆలయ శిథిలాల పక్కన నిలబడి ఇలా అన్నారు. “గుజరాతీ నూతన సంవత్సరపు ఈ పవిత్రమైన రోజున సోమనాథ్‌ను పునర్నిర్మించాలని మేం నిర్ణయించుకున్నాం. సౌరాష్ట్ర ప్రజలారా, మీరు మీ వంతు కృషి చేయాలి. ఇది ఒక పవిత్ర కార్యం. ఇందులో అందరూ పాలుపంచుకోవాలి” అని సర్దార్ పటేల్ ఆనాడు పిలుపునిచ్చారు. దురదృష్టవశాత్తు సర్దార్ పటేల్ తాను ఎంతో ఉద్వేగంతో సమర్థించిన ఈ కల నెరవేరడాన్ని చూసేందుకు విధి ఆయనకు అవకాశాన్ని ఇవ్వలేదు. సోమనాథ్ ఆలయాన్ని పునరుద్ధరించి భక్తుల కోసం తలుపులు తెరిచేలోపే ఆయన ఈ లోకాన్ని విడిచి వెళ్లిపోయారు. ఆయన ఆశయాన్ని కేఎం మున్షీ ముందుకు తీసుకెళ్లగా, నవానగర్ జామ్‌సాహెబ్ దానికి మద్దతు ఇచ్చారు” అని ప్రధాని మోదీ వివరించారు.

**త్రయంబకేశ్వర్ నుంచి శ్రీశైలం వరకు**

“సోమనాథ్ ఆలయ పునరుద్ధరణ అనేది కేవలం ఆధ్యాత్మిక పునరుజ్జీవనానికే కాకుండా జాతీయ ఐక్యత, సాంస్కృతిక కొనసాగింపులకు స్ఫూర్తి లాంటిది. ఆధ్యాత్మిక వారసత్వాన్ని పరిరక్షించడంపై మా ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. ఇందులో భాగంగా ‘వికాస్ భీ, విరాసత్ భీ’ అనే విజన్‌తో పుణ్యక్షేత్రాల సాంప్రదాయ స్వరూపాన్ని కాపాడుతున్నాం. వాటిని ఆధునీకరిస్తున్నాం. ఈ విజన్‌తోనే సోమనాథ్ నుంచి కాశీ వరకు, కామాఖ్య నుంచి కేదార్‌నాథ్ వరకు, అయోధ్య నుంచి ఉజ్జయిని వరకు, త్రయంబకేశ్వర్ నుంచి శ్రీశైలం వరకు ఆధ్యాత్మిక కేంద్రాల సాంప్రదాయ స్వరూపాన్ని కాపాడుకుంటున్నాం. వాటికి అత్యాధునిక సౌకర్యాలను సమకూర్చే అవకాశం మా ప్రభుత్వానికి లభించింది” అని ప్రధాని మోదీ చెప్పారు.

**భారతీయులంతా సోమనాథ్ యాత్ర చేయాలి**

“సోమనాథ్‌ను పరిరక్షించడానికి తమ ప్రాణాలను అర్పించిన వారి త్యాగాలను మరువం. ఆ ఆలయాన్ని పదేపదే పునర్నిర్మించిన వారి త్యాగాలను ఎన్నటికీ మరువం. ఆ మహనీయులకు నివాళిగా, వారి వెయ్యేళ్ల అసాధారణ ధైర్యాలను స్మరించుకుంటూ రాబోయే 1000 రోజుల పాటు సోమనాథ్‌లో ప్రత్యేక పూజలను నిర్వహించనున్నారు. ఈ పూజల కోసం చాలా మంది విరాళాలు ఇవ్వడం చూసి ఆనందంగా అనిపించింది. ఈ ప్రత్యేక సమయంలో నా తోటి భారతీయులంతా సోమనాథ్ యాత్ర చేయాలని నేను కోరుతున్నాను. ఈ యాత్ర ద్వారా మీరు భారతదేశపు అజేయ స్ఫూర్తిని ఆస్వాదిస్తారు. ఎన్ని ప్రయత్నాలు జరిగినా మన సంస్కృతి ఎందుకు అజేయంగా నిలిచిందో అర్థం చేసుకుంటారు. శాశ్వత విజయ దర్శనాన్ని చూసే అవకాశం మీకు లభిస్తుంది. ఈ యాత్ర కచ్చితంగా మీకు మరపురాని అనుభూతిని మిగులుస్తుంది. సోమనాథ్ ఆలయం భారతదేశపు అజేయ స్ఫూర్తిని ప్రతిబింబిస్తుంది” అని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు.

## సంపాదకీయం

## వదంతుల రాజకీయం!

తమిళనాడు శాసనసభ ఎన్నికల ఫలితాలు తమిళగ వెట్రి కళగం (టీవీకే) పక్షాన వచ్చాయి. 234మంది సభ్యులున్న తమిళనాడు అసెంబ్లీలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి 118 సీట్లు అవసరం. టీవీకే 108 సీట్లు గెలుచుకుంది. నాయకుడు విజయ్ రెండుస్థానాల్లో గెలిచినందున నికరంగా 107మంది ఎమ్మెల్యేలు మాత్రమే పార్టీకి ఉన్నట్టు. మెజారిటీ మార్కుకంటే 11మంది తక్కువగా ఉండడంతో రాజకీయ అనిశ్చితి నెలకొంది. సరిగ్గా ఈ నేపథ్యంలోనే ఒక రాజకీయ పుకారు తమిళనాడు వాతావరణాన్ని అట్టుడికించింది. డీఎంకే, ఏఐఏడీఎంకే కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నాయని బుధవారం ప్రచారం మొదలైంది. ఈ వార్త టీవీ చానళ్లలో బ్రేకింగ్ న్యూస్ అయింది. సోషల్ మీడియాలో వేగంగా వ్యాపించింది. కానీ ఒక్కక్షణం ఆగి ఆలోచిస్తే.. రాజకీయ సిద్ధాంతాల రీత్యా, చారిత్రక వైరుధ్యాల రీత్యా భిన్న ధ్రువాలుగా నిలిచే రెండు పార్టీలు నిజంగానే కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేయగలవా? ఈ ప్రశ్న ఎవరైనా వేసుకోవాల్సింది. ఏది జరిగినా తమ నాయకుడు ఎడప్పాడి పళనిస్వామి మంచి, దూరదృష్టి గల నిర్ణయం తీసుకుంటారని, ఆయన కింగ్‌మేకర్ కాదు, కింగ్ అని ఏఐఏడీఎంకే నాయకుడు సెమ్మలై వ్యాఖ్యానించారు. అయితే ఈ వ్యాఖ్య కూడా ఆ పార్టీ డీఎంకేతో కలుస్తుందని ధృవీకరించలేదు. కొన్ని గంటల్లోనే డీఎంకే ఆ ప్రచారాన్ని స్పష్టంగా ఖండించింది. "కాంగ్రెస్ ద్రోహం చేసినప్పటికీ డీఎంకే సమర్థమైన ప్రతిపక్షంగా పని చేయాలని నిర్ణయించుకుంది. కొత్త ప్రభుత్వం ఏర్పాటును అడ్డుకోవడానికి ఏఐఏడీఎంకేపై బీజేపీ ఒత్తిడి తెస్తోంది. ఇది ప్రజా తీర్పును అవమానపరచడమే. ప్రజాస్వామ్యం గెలుస్తుందని నమ్ముతున్నాను" అని డీఎంకే ఎంపీ కళానిధి వీరాస్వామి వ్యాఖ్యానించారు. టీవీకేను ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనివ్వాలని, ఆరు నెలలు పరిస్థితిని సమీక్షిస్తామని, రాజ్యాంగ సంక్షోభాన్నిగాని మరో ఎన్నికలనుగాని డీఎంకే కోరుకోవడం లేదని పార్టీ అధ్యక్షుడు స్టాలిన్ స్వయంగా స్పష్టం చేశారు. అంతేకాదు, కొత్త ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు ఉచిత అల్పాహార పథకాన్ని, మహిళల హక్కుల కోసం వెయ్యి రూపాయల పథకాన్ని కొనసాగించాలని సూచించారు.

ఏఐఏడీఎంకే వర్గమూ ఈ ప్రచారంపై తీవ్రంగా స్పందించింది. "డీఎంకే, ఏఐఏడీఎంకే కలిసి పనిచేసే అవకాశం కొంచెమైనా ఉందా? అని ఒక్కసారి ఆలోచించినా ఈ వార్తలు ప్రచారం చేసేవారు కాదు. అబద్ధాలు ఎక్కువ కాలం నిలవని ఒక్క రోజులోనే స్పష్టమైంది" అని పార్టీ అధికార ప్రతినిధి కోవై సత్యన్ నిర్మొహమాటంగా అన్నారు. "ఈ సమాచారం ఎక్కడి నుండి వచ్చిందో తెలియదు. కానీ విభిన్న భావజాలాలున్న ఈ రెండు పార్టీలు కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలవని మీడియా ఇంత సులువుగా ఎలా నమ్మింది అన్నది అర్థం కావడం లేదు. ఒకవేళ అలా జరిగితే వచ్చే ఎన్నికల్లో ప్రజలు రెండు పార్టీలను ఓడించి టీవీకేకు భారీ మెజారిటీ ఇస్తారు. అందుకే ఇది ఎప్పటికీ సాధ్యం కాదు" అని పార్టీ అధికార ప్రతినిధి బాబు మురుగవేల్ తేల్చిచెప్పారు.

మరోవైపు, 108 స్థానాల్లో గెలిచిన టీవీకేకు మద్దతిస్తామని కాంగ్రెస్ ప్రకటించింది. ఆ పార్టీకి ఐదుగురు ఎమ్మెల్యేలు ఉన్నారు. సీపీఐ, సీపీఎం, వీసీకే పార్టీలు తమ నాయకులతో సంప్రదింపులు జరిపిన తర్వాత నిర్ణయం తెలియజేస్తామని ప్రకటించాయి. దీంతో టీవీకే మెజారిటీ సాధించే దిశగా అడుగులు పడుతున్నాయన్న వాతావరణం ఏర్పడింది.

ఈ మొత్తం ప్రహసనంపై డీఎంకే అధికార ప్రతినిధి శరవణన్ అన్నాదురై తీవ్రంగా స్పందించారు. "కొంతమంది జర్నలిస్టులు నైతికత లేకుండా వ్యవహరిస్తున్నారనేదానికి ఈ ప్రచారమే ఉదాహరణ" అని ఆయన విమర్శించారు. ఏ జర్నలిస్ట్ ఎవరి ప్రేరేపణతో ఈ సమాచారాన్ని వ్యాప్తి చేయడం మొదలుపెట్టారో నిజమైన మీడియా మాత్రమే కనుగొనాలని ఆయన సవాలు విసిరారు. కొలత్తూర్ నియోజకవర్గంలో స్టాలిన్‌కు ప్రజలనుండి వచ్చిన మంచి స్పందన నుండి దృష్టి మళ్ళించేందుకే ఈ ప్రచారం చేశారని ఆయన ఆరోపించారు.

ద్రవిడ ఉద్యమ విశ్లేషకులు దురై కరుణ కూడా ఈ ప్రచారంపై సందేహాన్ని వ్యక్తం చేశారు. "తమిళనాడు రాజకీయాల్లో ఎన్ని గెలుపోటములు ఉన్నా డీఎంకే లేదా ఏఐఏడీఎంకే ఇలాంటి ప్రయత్నం చేసే అవకాశం చాలా తక్కువ. కొంతమంది జర్నలిస్టులు, రాజకీయ విశ్లేషకులు నిరాధారమైన విషయాలు వ్యాప్తి చేస్తున్నారు. తమిళ మీడియా రంగంలో ఇది నివారించాలి. ఈ సమాచారంలో కొంత భాగం రాజకీయ పార్టీల మీడియా పరిచయాల ద్వారా జర్నలిస్టులకు చేరుతోందన్నది కూడా నిజమే. అయినప్పటికీ బ్రేకింగ్ న్యూస్ రిపోర్ట్ చేయడంలో, సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంలో జర్నలిస్టులు అత్యంత జాగ్రత్త వహించాలి" అని ఆయన హెచ్చరించారు.

మరో సీనియర్ జర్నలిస్ట్ రాధాకృష్ణన్ మాత్రం తన వైఖరి స్పష్టంగా తెలియజేశారు. "ఇది వదంతి లేదా ఊహాగానం కాదు. మాకున్న సమాచారం ప్రకారం ఇలా చేయడానికి ప్రయత్నాలు జరిగాయి. ఇది నిజం. నేను సంకీర్ణ ప్రభుత్వం గురించి ప్రస్తావించలేదు. ఇది జరగకూడదని మాత్రమే రాశాను. ఆ తర్వాత ఏం జరిగిందో నాకు ఎలాంటి సమాచారమూ లేదు" అని ఆయన వివరించారు.

ఇక్కడ అసలు ప్రశ్న ఏమిటంటే –ఈ ప్రచారం నిజమైన రాజకీయ ప్రయత్నాల వల్ల పుట్టిందా? ఊహాగానమా? లేదా కావాలనే వ్యాపింపజేసిన వదంతా? ఈ మూడు ప్రశ్నలకు స్పష్టమైన సమాధానం ఇంకా రాలేదు. అయితే ఈ ఘటన ఒక ముఖ్యమైన సందేశమిచ్చింది. ఎన్నికల తర్వాత అనిశ్చితి ఏర్పడిన సందర్భాల్లో వదంతులు, ఊహాగానాలు ఎంత వేగంగా వ్యాపించగలవో, మీడియా వాటిని ఎంత అప్రమత్తత లేకుండా స్వీకరించగలదో స్పష్టంగా కనిపించింది. తమిళనాడు రాజకీయాలు చాలా సంక్లిష్టమైనవి. ఇక్కడ రాజకీయ లెక్కలు, సిద్ధాంత బంధాలు, చారిత్రక శత్రుత్వాలు అన్నీ ముడిపడి ఉంటాయి. ఆ నేపథ్యాన్ని అర్థం చేసుకోకుండా వచ్చిన ప్రతి సమాచారాన్ని వార్తగా మార్చడం మీడియా విశ్వసనీయతను దెబ్బతీస్తుంది. జర్నలిస్టు ధర్మం వేగంగా వార్తలు అందించడమే కావచ్చు –కానీ అది నిజమని నిర్ధారించుకున్న తర్వాతే అందించడం మరింత ముఖ్యం.



## స్మార్ట్ వ్యవసం! విముక్తి మార్గం!!

ప్రస్తుత కాలంలో ఫోన్ చూడకుండా ఉండలేకపోవడం అనేది కేవలం ఒక అలవాటు మాత్రమే కాదు.. తీవ్రమైన వ్యసనం. ప్రపంచ జనాభాలో సగానికిపైగా ప్రజలు 'స్క్రోలింగ్' చక్రంలో చిక్కుకుపోయారంటే నమ్మగలరా? ఈ అడిక్షన్‌నుంచి బయటపడం ఎలా? మనం ఏదైనా అసౌకర్యాన్ని ఎదుర్కొన్నప్పుడు, మన మెదడు దానికి పరిష్కారంగా స్మార్ట్ ఫోన్‌ను ఎంచుకుంటుందట! ఒత్తిడి, విసుగు లేదా ఒంటరితనంనుంచి తప్పించుకోవడానికి ఫోన్ ఒక వేగవంతమైన మార్గంగా మారుతుంది. ఫోన్ చూసినప్పుడు మనకు లభించే 'రిలీఫ్' కారణంగా మెదడు దానిపై పూర్తిగా ఆధారపడటం మొదలుపెడుతుంది. చివరికి ఇది ఎంతగా ముదురుతుందంటే.. మనకు తెలియకుండానే యాంత్రికంగా ఫోన్ కోసం చేతులు వెళుతుంటాయి. మీరు కింది పరిస్థితుల్లో ఉన్నట్లయితే, మీరు స్మార్ట్‌ఫోన్ అడిక్షన్‌కి గురైనట్లే! ఒక పని చేస్తున్నప్పుడు మధ్యలో ఫోన్ ఓపెన్ చేసి, అసలు ఏం చేస్తున్నారో మర్చిపోవడం. మానసిక ఒత్తిడి లేదా విసుగు కలిగినప్పుడు నిరంతరం స్క్రోల్ చేయడం. ఉదయం నిద్ర లేవకముందే బెడ్‌మీద ఫోన్ చెక్ చేయడం. ఉపయోగించకపోయినా ఫోన్‌ను గది గదికీ వెంట తీసుకెళ్లడం. ఖాళీ సమయం దొరికితే చాలు, ఏం లేకపోయినా ఫోన్ చూడటం. ఇతరులతో సంభాషణల్లో ఉన్నప్పుడు కూడా ఫోన్ తీయడం. ఫోన్ పక్కన లేకపోతే విపరీతమైన ఆందోళన చెందడం.

మన మెదడు ఎప్పుడూ అసౌకర్యంనుంచి త్వరగా బయటపడాలని చూస్తుంది. ఫోన్ కేవలం సెకన్లలోనే మనకు తక్షణ ఉపశమనాన్ని ఇస్తుంది. అందుకే మెదడు ఈ 'షార్ట్‌కట్'ను అలవాటు చేసుకుంటుంది: విసుగు: మెదడు ఉద్దీపనను కోరుకుంటుంది? ఫోన్ ఓపెన్ చేస్తాం? డోపమైన్ విడుదలవుతుంది. ఆందోళన: తప్పించుకోవాలని చూస్తాం? స్క్రోల్ చేస్తాం? మొద్దుబారిపోతాం. ఒంటరితనం: గుర్తింపు కోరుకుంటాం? నోటిఫికేషన్లు చూస్తాం? తాత్కాలికంగా ఆనందం కలుగుతుంది. అలసట: విశ్రాంతి కోరుకుంటాం? స్క్రోల్ చేస్తాం? తక్షణ శక్తి వచ్చినట్లు అనిపిస్తుంది. ఇది ఏ వ్యసనానికైనా వర్తించే సైకిల్?!

అతిగా ఫోన్ వాడటం వల్ల మన శరీరంలో కొలవదగ్గ నష్టం జరుగుతుంది. మెదడు మందగించడం. రోజుకు ఒక గంట అదనంగా ఫోన్ వాడినా మీ ఆలోచనా వేగం తగ్గుతుంది. ఏకాగ్రత కోల్పోవడం. భావోద్వేగాలను నియంత్రించే, ఏకాగ్రతను పెంచే మెదడులోని భాగాలు కుంచించుకుపోతాయి. జ్ఞాపకశక్తి. స్వల్పకాలిక జ్ఞాపకశక్తి బలహీనపడి, చిన్న చిన్న విషయాలను మర్చిపోతుంటాం. విశ్రాంతి లేకపోవడం. మెదడు ఎప్పుడూ 'ఆన్' మోడ్‌లోనే ఉంటుంది, దీనివల్ల నిద్ర సరిగ్గా పట్టదు. శారీరక నొప్పులు. మెడ నొప్పి, తలనొప్పి, కంటి అలసట వంటి సమస్యలు తలెత్తుతాయి.

దూరం పెరగడం: ఫోన్ కనిపిస్తుంటే ఎదుటి వ్యక్తులు తాము నిర్లక్ష్యానికి గురవుతున్నామని భావిస్తారు. సానుభూతి తగ్గడం: ఏకాగ్రత దెబ్బతినడం వల్ల ఇతరుల భావాలను అర్థం చేసుకునే శక్తి తగ్గుతుంది. ఆత్మవిశ్వాసం దెబ్బతినడం: సోషల్ మీడియాలో ఇతరులతో పోల్చుకోవడం వల్ల అశాంతి, అసూయ పెరుగుతాయి. నోమోఫోబియా: ఫోన్ పక్కన లేకపోతే విపరీతమైన ఒత్తిడికి గురవ్వడం.

ఈ వ్యసనం నుంచి బయటపడటం ఎలా?

ఫోన్ మీ దగ్గరగా ఉంటే మెదడు దాన్ని త్వరగా అందుకుంటుంది. కాబట్టి దూరాన్ని పెంచండి. పని చేసేటప్పుడు ఫోన్‌ను వేరే గదిలో ఉంచండి. భోజనం చేసేటప్పుడు డ్రాయర్‌లో పెట్టండి. నడుస్తున్నప్పుడు జేబులోనే ఉంచండి. ఇతరులతో ఉన్నప్పుడు ఫోన్ కనిపించకుండా చూడండి.

# అభివృద్ధి పరుగుకు అడ్డుగోడ!



భారతదేశం చరిత్రలో ఎన్నడూ లేనంత వేగంగా మౌలిక వసతుల నిర్మాణం సాగుతోంది. రహదారులు, రేవులు, రైల్వేలు, విమానాశ్రయాలు, సాగునీటి ప్రాజెక్టులు – దేశం నలుమూలలా నిర్మాణ సందడి అలుముకుంది. ఆంధ్రప్రదేశ్‌లో అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు, జాతీయ రహదారుల విస్తరణ, ఓడరేవుల అభివృద్ధి సాగుతోంది. హైదరాబాద్‌లో నివాస, వాణిజ్య అవసరాల కోసం ఆకాశహర్మ్యాలు వేగంగా పైకి లేస్తున్నాయి. కొత్త పట్టణ కేంద్రాలు ఊపందుకుంటున్నాయి. కానీ ఈ మెరుపు వెలుగు వెనక చీకటి నీడ నిశ్శబ్దంగా పెరుగుతోంది. అది తక్షణం దృష్టి సారించకుంటే మొత్తం అభివృద్ధి వేగాన్నే మందగింపజేసే ప్రమాదం పొంచి ఉంది. ఆ సమస్య నిపుణ కార్మికుల కొరత.

నిర్మాణ రంగంలో శారీరక శ్రమతో కూడిన పనులకు స్థానికులు ఆసక్తి చూపడం లేదు. ఈ విముఖత కేవలం ఒక నగరానికో, జిల్లాకో పరిమితం కాలేదు. రాష్ట్రవ్యాప్తంగా కనిపిస్తున్న పరిస్థితి ఇది. దీంతో ఒడిశా, ఝార్ఖండ్, బిహార్, పశ్చిమ బెంగాల్, అస్సాం, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుండి వచ్చే వలస కార్మికులే నిర్మాణ పనులకు వెన్నెముక అవుతున్నారు. వందల కిలోమీటర్ల దూరం నుండి వచ్చి ఇక్కడ కష్టపడి పని చేస్తున్న కార్మికులు లేకుండా అనేక ప్రాజెక్టులు అడుగు కూడా ముందుకు పడేవి కావని పరిశ్రమ వర్గాలు నిర్మొహమాటంగా చెబుతున్నాయి.

హైదరాబాద్, విశాఖపట్నంవంటి నగరాల్లో ఈ పరిస్థితి మరింత స్పష్టంగా కనిపిస్తోంది. తాపీ మేస్త్రీలు, ఎలక్ట్రీషియన్లు, ప్లంబర్లు, వెల్డర్లువంటి నిపుణ కార్మికులు స్థానికంగా దొరకడం రోజురోజుకూ కష్టమవుతోంది. దిగ్గజ ప్రాజెక్టులు చేపట్టిన కాంట్రాక్టర్లు సైతం నిపుణ కార్మికుల కోసం వేరే రాష్ట్రాలపై ఆధారపడాల్సి వస్తోందని వాపోతున్నారు. విశాఖపట్నంలో నిర్మాణ రంగ వృద్ధి నిపుణ కార్మికుల కొరత వల్లే మందగిస్తోందని పరిశ్రమ వర్గాలు బాహాటంగా అంగీకరిస్తున్నాయి. ఈ పరిస్థితిలో ప్రాజెక్టుల నిర్మాణంలో జాప్యం తప్పడం లేదు. జాప్యం పెరిగే కొద్దీ వ్యయం పెరుగుతోంది. ప్రాజెక్టుల భవితవ్యమే సందిగ్ధంలో పడుతోంది.

గణాంకాలు చూస్తే పరిస్థితి వైరుధ్యంగా కనిపిస్తుంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణల జనాభాలో పని చేసే వయసు వారు అంటే 15 నుండి 59 ఏళ్ళ మధ్య ఉన్న వారు 70 శాతానికి పైగా ఉన్నారు. ఇది జాతీయ సగటైన 66 శాతం కంటే ఎక్కువ. అంటే ఆ లెక్కన ఇక్కడ కార్మికులకు కొదవ ఉండకూడదు. అయినా వాస్తవ పరిస్థితి పూర్తి విరుద్ధంగా ఉంది. వేలాది యువకులు ఉద్యోగం కోసం ఎదురుచూస్తుండగా, అదే సమయంలో నిర్మాణ స్థలాల్లో కార్మికుల కొరత వేధిస్తోంది. ఇది కేవలం ఉద్యోగాల కొరత కాదు. ఇది ఆకాంక్ష, అవకాశాల మధ్య ఏర్పడిన అగాధం.

స్థానిక యువత నిర్మాణ రంగం, వ్యవసాయం వంటి శారీరక శ్రమ అవసరమయ్యే పనులు ఇష్టపడడం లేదు. ఉబర్, స్విగ్గీవంటి గిగ్ వర్క్ లేదా రిటైల్ రంగంలో ఉపాధి వెతుకుతున్నారు. కొందరు పట్టణాల్లో శారీరక శ్రమ లేని ఉద్యోగాల వెంట పడుతున్నారు. మరికొందరు విదేశాలకు వెళ్తున్నారు. విదేశాంగ శాఖ గణాంకాల ప్రకారం 2021–2025 మధ్య ఒక్క ఆంధ్రప్రదేశ్ నుండే 76 వేల మందికిపైగా కార్మికులు గల్ఫ్ దేశాలకు వెళ్ళేందుకు అధికారిక అనుమతి పొందారు. స్వదేశంలో గిరాకీ ఉన్న సమయంలోనే స్థానిక శ్రామిక శక్తి క్రమంగా తగ్గిపోతోంది. ఇది ఒక విషవలయంలా మారుతోంది. ప్రాజెక్టులు ఆగడం, పని దొరకకపోవడం, యువత వేరే దారులు వెతుకోవడం, కార్మికుల కొరత మరింత పెరగడం.

కార్మికుల కొరత కేవలం నిర్మాణ రంగానికే పరిమితం కాలేదు. ఇది రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలోని అన్ని మూలలకూ పాకింది. వ్యవసాయ రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో విత్తనాలు వేయడానికి, నాట్లు పెట్టడానికి, పంట కోతలకు కూడా వలస కార్మికులపై ఆధారపడాల్సి వస్తోంది. ఒకప్పుడు ఇక్కడి రైతులే చేసుకునే పనులకు నేడు బయటి రాష్ట్రాల కార్మికుల కోసం ఎదురుచూడాల్సిన స్థితి వచ్చింది. హోటళ్లు, రెస్టరెంట్లు, భద్రతా సేవలు, గోదాముల్లో కూడా తూర్పు రాష్ట్రాల కార్మికులే పెద్ద సంఖ్యలో కనిపిస్తున్నారు.

ఇది ఒకవైపు రాష్ట్రాల మధ్య పెరుగుతున్న పరస్పరాశ్రిత సంబంధానికి నిదర్శనం అయినప్పటికీ, మరోవైపు అది అనేక సంక్లిష్టమైన సమస్యలను కూడా పుట్టిస్తోంది. వలస కార్మికుల నివాసం, సంక్షేమం, కార్మిక హక్కులు, సామాజిక సమగ్రత వీటన్నింటిపై తగిన దృష్టి పెట్టకపోతే సమస్యలు మరింత జటిలమవుతాయి. అదే సమయంలో పని అవసరమైన స్థానిక వర్గాలు ఉపాధి అవకాశాలు కోల్పోతున్నాయి. సొంత రాష్ట్రంలో పనులు జరుగుతుండగా స్థానికులు ప్రేక్షకులుగా మిగిలిపోవడం ఆర్థికంగా, సామాజికంగా అరిష్టం.

ఈ అసమతుల్యతను సరిదిద్దడానికి పలు కోణాల నుండి ఒకేసారి చర్యలు చేపట్టాలి. అభివృద్ధి వ్యూహంలో కార్మిక ప్రణాళికను తప్పనిసరిగా అంతర్భాగం చేయాలి. రహదారులు, స్మార్ట్ సిటీలు, సాగునీరు, గృహ నిర్మాణ ప్రాజెక్టులకు అవసరమైన నైపుణ్యాలను యువతకు నేర్పే శిక్షణ కేంద్రాలు విస్తరించాలి. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా పాఠ్యప్రణాళికలు రూపొందించాలి.

నిర్మాణ రంగంలో పని చేయడం తమకు తగదన్న అభిప్రాయం యువతలో ఎందుకు ఏర్పడింది అన్నది కూలంకషంగా అర్థం చేసుకోవాలి. మెరుగైన వేతనాలు, పని భద్రత, గౌరవప్రదమైన వాతావరణం, వృత్తి ఎదుగుదల అవకాశాలు కల్పించాలి. శ్రమను గౌరవించే సంస్కృతిని సమాజంలో పెంపొందించాలి. ప్రీకాస్ట్ టెక్నాలజీ, ఆధునిక నిర్మాణ పద్ధతులు, యాంత్రీకరణలో పెట్టుబడులు పెట్టి శారీరక శ్రమ భారాన్ని తగ్గించాలి. అదే సమయంలో వలస కార్మికుల సంక్షేమానికి పకడ్బందీ విధానాలు అమలు చేయాలి. వారు ఇక్కడకు వస్తే సురక్షితంగా, గౌరవంగా జీవించగలరన్న భరోసా ఇవ్వాలి.

భారతదేశం మౌలిక సదుపాయాలను విస్తరించాలనే మహత్తర లక్ష్యంతో దూసుకుపోతోంది. ఈ లక్ష్యం అత్యవసరమైనది, దేశ భవిష్యత్తుకు అనివార్యమైనది. కానీ ఇక్కడ గుర్తుంచుకోవాల్సిన విషయం ఒకటుంది. మౌలిక వసతులంటే కేవలం కాంక్రీటు, ఉక్కు, సిమెంటు మాత్రమే కాదు. అది మానవ మూలధనం కూడా. ఆ మానవ మూలధనాన్ని నిర్మించకుండా, పోషించకుండా భౌతిక నిర్మాణాలు ఆగిపోతాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లోని ప్రస్తుత పరిస్థితులు కార్మిక సరఫరా–గిరాకీ, ఆకాంక్ష–అవకాశం, శిక్షణ–ఉద్యోగాల మధ్య ఉన్న తీవ్రమైన వ్యత్యాసాన్ని కళ్ళకు కట్టినట్టు చూపిస్తున్నాయి. ఈ వ్యత్యాసాన్ని పూడ్చాలంటే విధాన నిర్ణేతలు, పరిశ్రమలు, సమాజం ముగ్గురూ కలిసి కార్మిక విధానాల గురించి, నైపుణ్యాభివృద్ధి గురించి, కార్మికుల గౌరవం గురించి పునరాలోచించాలి. జాతీయ మౌలిక సదుపాయాల నిర్మాణానికి ఇచ్చే ప్రాధాన్యాన్నే మానవ వనరుల అభివృద్ధికీ ఇవ్వాలి. లేకుంటే ఇళ్లు, రోడ్లు, రేవులు కడుతున్నా –వాటిని కట్టే చేతులు కరువై అభివృద్ధి కలే అయిపోయే ప్రమాదం తప్పదు.



'మాట సంభాళించుకో.. బాగుపడతావ్' అనేది నానమ్మ. అర్థమయ్యేలా చెప్పు అన్నాన్నేను.

"మట్లాడే ముందు ఆచితూచి మాట్లాడు. ఎందుకంటే -నువ్వు మాట్లాడే మాట గోడకు కొట్టిన మేకులాంటిది. మేకును గోడనుండి తీయగలవుకానీ, గోడకు పడిన రంధ్రం అలానే ఉంటుంది. 'క్షమించండి' అంటూ జారిన మాట వెనక్కి తీసుకున్నా.. ఎదుటి మనసుకు గాయం అలానే ఉంటుంది"

ఇప్పుడు నేను ఆచితూచి మాట్లాడుతున్నా.

-మహాదేవ

వింతల్లో వింతలు

## ఇదే కొంప ముంచేది!



వాయు కాలుష్యం కారణంగా ఏటా ప్రపంచవ్యాప్తంగా 70 లక్షల మంది మృత్యువాత పడుతున్నారని పలు అంచనాలు చెబుతున్నాయి. పట్టణ వాయు కాలుష్యం అనగానే డీజిల్, పెట్రోలు వాహనాల పొగను శత్రువుగా పరిగణిస్తుంటాం. అయితే దీని కన్నా.. వాహనాల బ్రేక్ ప్యాడ్లనుంచి వెలువడే ధూళితో మన ఊపిరితిత్తులకు ఎక్కువ ముప్పు పొంచి ఉందని బ్రిటన్ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు.

## ధురంధర్-2:
# ఓటీటీ డేట్ ఫిక్స్?

ఈ ఏడాది ఇండియన్ సినిమా దగ్గర బిగ్గెస్ట్ హిట్ సినిమా ఏదన్నా ఉందీ అంటే అది "ధురంధర్-2". దర్శకుడు ఆదిత్య ధర్ హీరో రణ్వీర్‌సింగ్ కలయికలో చేసిన ధురంధర్ పార్ట్ 1కి సీక్వెల్‌గా వచ్చిన సినిమా పాన్ ఇండియా లెవెల్లో దుమ్ము లేపింది. అయితే ఈ సినిమా థియేటర్స్‌లో రన్‌ని కంప్లీట్ చేసుకోవడంతో.. అంతా ఓటీటీ రిలీజ్ ఎప్పుడెప్పుడా అని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. జూన్‌లో వస్తుందన్న ఆశలతోఉన్న వారికి.. దిగ్గజ స్ట్రీమింగ్ సంస్థ నెట్ ఫ్లిక్స్ బిగ్ ట్విస్ట్ ఇచ్చింది. అదేంటీ పార్ట్-2 జియో హాట్ స్టార్ తీసుకుందిగా అంటే ఇప్పుడు నెట్‌ఫ్లిక్స్‌లో పార్ట్-2 స్ట్రీమింగ్ డేట్‌గా ఈ మే 14 కనిపిస్తుంది. దీనితో ఇది వైరల్‌గా మారింది. పైగా నెట్ ఫ్లిక్స్‌లో ధురంధర్ ది రివెంజ్ (రా అండ్ అన్ దేఖా) అంటూ మొత్తం 3 గంటల 52 నిమిషాల సినిమా వస్తుంది అని పెట్టారు. అయితే ఇది ఇండియాలో కాదు ఓవర్సీస్ మార్కెట్‌లో అన్నట్టు తెలుస్తుంది. ఇండియా వరకు ఈ సినిమా జియో హాట్ స్టార్‌లో ఇదే డేట్‌లో వస్తుందా? లేక కొత్త డేట్‌లో వస్తుందా? అనేది వేచి చూడాలి.




# డెకాయిట్.. వచ్చేశాడు!



టాలీవుడ్ యంగ్ అండ్ ప్రామిసింగ్ హీరో అడివి శేష్ హీరోగా స్టార్ బ్యూటీ మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా దర్శకుడు షానియల్ డియో తెరకెక్కించిన లవ్ యాక్షన్ డ్రామా 'డెకాయిట్'. అయితే బాక్సాఫీస్ వద్ద ఒకింత మిక్స్ రెస్పాన్స్‌ని అందుకున్నప్పటికీ సినిమా మంచి వసూళ్లు సాధించి దుమ్ము లేపింది. ఇలా థియేటర్స్‌లో మూడు వారాలు పాటుగా మంచి రన్‌ని చూసిన సినిమా ఫైనల్‌గా ఓటిటిలో స్ట్రీమింగ్‌కి వచ్చేసింది. ఈ చిత్రాన్ని ఓటిటి సంస్థ అమెజాన్ ప్రైమ్ వీడియో సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. మరి ఇందులో నేటినుంచి సినిమా అందుబాటులోకి వచ్చేసింది. ఈ చిత్రాన్ని ఇవాళ్టి నుంచి తెలుగు సహా మలయాళం, కన్నడ, తమిళ్ 4 భాషల్లో మాత్రమే ప్రస్తుతం అందుబాటులో ఉంది. మరి హిందీ ఆడియెన్స్‌కి మాత్రం ఒకింత ఇది డిజప్పాయింట్ చేసే న్యూస్ అని చెప్పొచ్చు. సో అప్పుడు ఎవరైనా మిస్ అయితే ఈ చిత్రాన్ని ఇప్పుడు చూడొచ్చు. ఇక ఈ చిత్రానికి భీమ్స్ సంగీతం అందించగా సుప్రియ యార్లగడ్డ నిర్మాణం వహించారు.

## తెలుగు ప్రాజెక్టుల్లో కార్తి

ఇతర భాషలనుంచి వచ్చిన హీరోలని అయినా సరే ఓ రేంజ్ ఆరాధించాలి అంటే అది మన తెలుగు ఆడియెన్స్ వల్లే అవుతుంది. అలా కోలీవుడ్‌నుంచి వచ్చిన ఎంతోమందిస్టార్స్ ని మనం ఆదరించాం. అయితే అలాంటి హీరోస్‌లో తెలుగు స్టేట్స్ దత్తత తీసుకున్న హీరోగా సూర్య పేరు ఎక్కువ వినిపిస్తుంది ప్రస్తుత జెనరేషన్‌లో కానీ సూర్యతోపాటుగా తన సోదరుడు కార్తీ కూడా తెలుగులో మంచి బ్రాండ్ అండ్ మార్కెట్‌ని సెట్ చేసుకున్నాడు. అయితే ఇపుడు సూర్యని మించి తెలుగు ఇండస్ట్రీలో కార్తీకి స్కోప్ దక్కనుందా అంటే ఇప్పుడు పరిస్థితి అలానే ఉందని చెప్పొచ్చు. డబ్బింగ్ సినిమాలతోనే మంచి ఫేమ్ అందుకున్న కార్తీ ఇపుడు తెలుగులో వరుస సినిమాలు చేయనున్నాడు అనే టాక్ వినిపిస్తుంది. లేటెస్ట్‌గానే మ్యాడ్ దర్శకుడు కళ్యాణ్ శంకర్‌తో ఓ సినిమా సితార బ్యానర్‌లో లాక్ చేసినట్టు ప్రచారం జరుగుతుంది. అంతే కాకుండా మొన్నామధ్య బోయపాటి శ్రీనుతో కూడా సినిమా ఉండొచ్చనే టాక్ కూడా వచ్చింది. దీనితో పాటుగా 'హిట్-3' ఇదీ తెలుగు సినిమానే. ఇంకా ఇతర యంగ్ దర్శకులు చాలామందితోనే ఇపుడు కార్తీ సినిమా చేసే ఛాన్స్ ఉన్నట్టుగా తెలుస్తుంది. సో ఈ రకంగా కార్తీ మన తెలుగు ఆడియెన్స్‌కి మరింత దగ్గర కానున్నాడు అని చెప్పాలి.





## అదే జరిగితే.. తమిళనాడు అంతే

తమిళనాడులో ప్రస్తుత రాజకీయ పరిణామాలపై నటుడు విశాల్ పెట్టిన తాజా పోస్ట్ చర్చనీయాంశంగా మారింది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం నెలకొన్న రాజకీయ అనిశ్చితిపై ఆయన స్పందిస్తూ తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. "ఒకవేళ రాష్ట్రంలో టీవీకే కాకుండా.. ఎవరూ ఊహించనివిధంగా డీఎంకే, ఏఐఏడీఎంకే రెండు పార్టీలు పొత్తు పెట్టుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తే.. రాష్ట్రంలో విపత్కర పరిస్థితులు ఏర్పడతాయి. ఒక పౌరుడిగా, సగటు ఓటరుగా ఈ పరిస్థితులను నేను ముందే అంచనా వేస్తున్నాను. ఆ పొత్తు ఎవరికీ ఆమోదయోగ్యం కాదు" అని విశాల్ పేర్కొన్నారు. ప్రత్యర్థులైన డీఎంకే, ఏఐఏడీఎంకే కలవడం అనేది అసాధ్యమని భావించినప్పటికీ.. ఒకవేళ అదే జరిగితే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వస్తుందని ఆయన హెచ్చరించారు. ఇక ఈ అంశంపై నటి ఖుష్బూ కూడా స్పందించారు. రాష్ట్ర పౌరురాలిగా పోస్ట్ పెడుతున్నట్టు పేర్కొన్న ఆమె.. ప్రజలు వారి తీర్పును స్పష్టంగా చెప్పినప్పుడు.. వాళ్లు ఎన్నుకున్న వాళ్లే రాష్ట్రాన్ని పాలించాలి కదా అన్నారు. మరోవైపు తమిళనాట ప్రభుత్వ ఏర్పాటు అంశం ఎటూ తేలడం లేదు. ఏ పార్టీకి సంపూర్ణ మెజార్టీ (మ్యాజిక్ ఫిగర్ 118) రాని నేపథ్యంలో అత్యధిక స్థానాలు గెల్చుకున్న టీవీకే అధినేత విజయ్.. ప్రభుత్వ ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నారు.



## ఫొటో స్టార్!




## 'పెద్ది'.. ఓవర్సీస్ గేమ్ షురూ!

రామ్‌చరణ్ 'పెద్ది'పై భారీ అంచనాలు ఉన్న విషయం తెలిసిందే. బుచ్చిబాబు దర్శకత్వంలో రానున్న ఈ స్పోర్ట్స్ డ్రామా కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. జూన్ 4న విడుదల కానున్న సినిమా ఒకరోజు ముందుగానే విదేశాల్లో సందడి చేయనుంది. తాజాగా అక్కడ ప్రీసేల్ బుకింగ్స్ ఓపెన్ చేయగా టికెట్స్ హాట్‌కేకుల్లా అమ్ముడయ్యాయి. 24 గంటలుకూడా కాకముందే లక్ష టికెట్స్ సేల్ అయ్యాయి. దీంతో నార్త్ అమెరికాలో అత్యంత వేగంగా ఇన్ని టికెట్స్ అమ్ముడైన తొలి సినిమాగా 'పెద్ది' రికార్డు నెలకొల్పింది. ట్రైలర్ కూడా విడుదల కాకముందే ఈ స్థాయిలో టికెట్స్ సేల్ కావడంతో అభిమానులు సంబరపడుతున్నారు. సినిమా విడుదలకు ఇంకా చాలా రోజులు ఉండడంతో అప్పటివరకూ మరిన్ని రికార్డులు సొంతం చేసుకోవడం ఖాయమని భావిస్తున్నారు. మరోవైపు 'పెద్ది' పోస్ట్ ప్రొడక్షన్ పనులన్నీ పూర్తయ్యాయి. తాజాగా ఎడిటింగ్ కూడా పూర్తయిందని దర్శకుడు తెలిపారు. త్వరలోనే ట్రైలర్‌ను విడుదల చేసే అవకాశం ఉంది. ట్రైలర్ విడుదలైన అనంతరం టికెట్స్ భారీగా సేల్ అవ్వొచ్చని సినీవర్గాల సమాచారం. ఎమోషన్ ప్రధానంగా తెరకెక్కిన



కమర్షియల్ సినిమా అందరికీ కనెక్ట్ అవుతుందని దర్శకుడు ధీమా వ్యక్తం చేస్తున్నారు. పెద్దిని మన హృదయాల్లోంచి తీసేయడం అంత తేలిక కాదని బుచ్చిబాబు తాజాగా చెప్పారు.

## బాలయ్యతో ప్రత్యేక గీతం

అగ్ర కథానాయకుడు బాలకృష్ణ సినిమాలకీ ప్రత్యేక గీతాలు ప్రధాన ఆకర్షణగా నిలుస్తుంటాయి. ప్రస్తుతం సెట్స్‌పై ఉన్న ఆయన కొత్త చిత్రంలోనూ ప్రత్యేకగీతం ఉంటుందట. ఆ పాట కోసం కసరత్తులు మొదలైనట్టు తెలుస్తోంది. బాలీవుడ్‌నుంచి టాలీవుడ్ వరకూ పలువురు కథానాయికల పేర్లని పరిశీలిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ క్రమంలోనే బాలీవుడ్ భామ నర్గీస్ ఫక్రీ పేరు తెరపైకొచ్చింది. త్వరలోనే కథానాయిక ఎంపికని పూర్తి చేసి పాటని తెరకెక్కించనున్నట్టు సమాచారం. గోపీచంద్ మలినేని దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా చిత్రీకరణ శరవేగంగా చేసుకుంటోంది. 'వీరసింహారెడ్డి' తర్వాత ఆ కలయికలో రూపొందుతున్న చిత్రమిది. వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్నారు.

